Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 18 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఇదేమైనా గాంధీభవన్ అనుకుంటున్నారా..

### ప్రశ్నోత్తరాల్లో అక్బరుద్దీన్ మండిపాటు.. వాకౌట్



ఇదేనా ప్రజాస్వామ్యం, ఇంత అన్యాయం చేస్తే ఎలా, ఇదేమైనా గాంధీభవన్ అనుకుంటున్నారా.. అంటూ మజ్లిస్ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ శాసనసభలో తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో 'ప్రభుత్వం జారీ చేసిన జీవోలెన్ని, వాటిలో ఎన్ని జీవోలను, బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ (బీఆర్వో)లను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచారు...? వాటి వివరాలెన్నీ' అని ఒక ప్రశ్న వేశారు. సభ్యులడిగిన నాలుగు ప్రశ్నలకు జవాబులు ఇచ్చేసరికి సమయం 11:29 గంటలు కావడంతో స్పీకర్ మిగిలిపోయిన ప్రశ్నలకు 'డీమ్డ్ టూ ఆన్సర్' (ప్రశ్నలకు జవాబులు ఇచ్చినట్లు పరిగణనలోకి తీసుకోవాలని) ప్రకటిస్తూ జీరో అవర్‌ను ప్రారంభించారు. దాంతో అక్బరుద్దీన్ నిరసన వ్యక్తం చేశారు. రంజాన్ మాసంలో ఉపవాసముంటూ ప్రశ్నలపై మాట్లాడాలని ఓపికగా సభకు వస్తే, ప్రశ్నోత్తరాల్లో మిగిలిన ప్రశ్నలను ఈ విధంగా దాట వేస్తారా అని మండిపడ్డారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# బీసీ కోటాకు భేరి

### బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీ ఆమోదం.. ఒక బిల్లు విద్య, ఉద్యోగాలు..

### స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లపై.. పార్టీలకు అతీతంగా రెండు బిల్లులకు మద్దతు

### పార్లమెంట్‌లో ఆమోదం సాధిద్దాం: సీఎం రేవంత్‌రెడ్డి

### రాష్ట్ర పరిధిలో రిజర్వేషన్లు అమలుచేయాలి: ఎమ్మెల్యే పాయల్ శంకర్

### ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు ఉండాలి: ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్, మార్చి 17:** వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజ ర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ వేదికగా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సహా బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సంపూర్ణ మద్దతు తెలిపాయి. దీంతో శాసనసభలో బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. ఈ సందర్భంగా బిల్లులకు ఆమోదం తెలిపిన అన్ని పార్టీ లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం సీఎం సభనుద్దేశించి మాట్లా డుతూ.. తెలంగాణలో బీసీల లెక్క తేలిందని, రాష్ట్ర జనాభాలో 56.36 శాతం బీసీలు ఉన్నట్లు వెల్లడించారు. వారికి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే ఈ బిల్లులు ప్రవేశపెట్టా మని వెల్లడించారు. పార్టీలకు అతీతంగా రెండు బిల్లులకు ఆమోదం తెలపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. బిల్లులకు పార్ల మెంట్‌లో ఆమో దం సంపాదించేందుకు త్వర లో అఖిల పక్షాలు కలిసి ప్రధాని మోదీ వద్దకు వెళ్దా మని పిలుపునిచ్చారు. అందు కు బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ సహా అన్ని పార్టీల నేతలు ముందుకు వస్తే బాగుంటుందని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఇక ప్రధాని మోదీ అపాయింట్ మెంట్ తీసుకునేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని సైతం కలు ద్దామన్నారు. రాహుల్ గాంధీ అపాయిం ట్‌మెంట్ సంగతి పీసీసీ అధ్య క్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చూసుకుం టారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి వివాదాలకు తావుల ేకుండా బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు.



## అపాయింట్‌మెంట్ ఇవ్వండి..

### ప్రధాని మోదీకి సీఎం లేఖ

ప్రధాని నరేంద్ర మోదీకి అపాయింట్‌మెంట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐ ఎం, సీపీఐ నాయకులతో కలిసి అఖిలపక్షంగా తను ఢిల్లీకి వస్తానని, అపాయింట్‌మెంట్ ఇవ్వాలని సీఎం కోరారు. స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే రెండు బిల్లులను శాసనసభలో ఆమోదించిన విషయాన్ని ఈ లేఖలో పేర్కొన్నారు.



## బీసీలకు బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించాలి

రెండు బీసీ రిజర్వేషన్ల బిల్లులకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని, ఇదే ఒరవడిలో పార్లమెంట్‌లో బిల్లులకు ఆమోదం తీసుకొచ్చేందుకు పోరాడతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు స్పష్టం చేశారు. విద్య, ఉద్యో గాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన సాకారమైతే బీసీలు ఎంతో సంతోషిస్తారని, బీసీలకు రిజర్వేషన్ల ఫలాలు అందాలని బీఆర్ఎస్ కోరుకుంటున్నదని తెలిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వెనుక 100 ఎంపీల వరకు ఉన్నారని, పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం రాహుల్‌గాంధీ పూనుకుంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. గత ప్ర భుత్వంలో నాటి సీఎం కేసీఆర్‌గా మా ర్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ఎన్నికలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారని, మద్యం షాపుల్లో గౌడ కులస్థు లకు తగినంత రిజర్వేషన్ కల్పించారని గుర్తుచేశారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పా టు బీసీ సబ్‌ప్లాన్ సైతం అమలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వా ర్షిక బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.20 వేల కోట్ల కేటాయింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

– మాజీ మంత్రి హరీశ్‌రావు

## రాష్ట్రపరిధిలోకి వచ్చే రిజర్వేషన్లు అమలు చేయాలి..

బీసీ రిజర్వేషన్ల బిల్లులకు బీజేపీ మద్దతు ప్రకటిస్తుందని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. అయితే.. ఆ బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం లభించే వరకు రిజర్వేషన్లు ఆలస్యమవు తాయని, ఈలోపు ప్రభుత్వం రాష్ట్రపరిధిలోకి వచ్చే అంశాలకు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు. జడ్జీల నియామ కంలో కొలీజయానికి పంపే పేర్లలో బీసీలకు అన్యాయం జరుగు తుందని వాపోయారు. 22 ఓట్లు ఉన్న ఓ ఇంట్లో ఐదు పదవులు ఉన్నాయని, నల్లగొండ జిల్లా నేతలకు ఒక్కో ఇంట్లోనే రెండు, మూడు పదవులు ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ అసెంబ్లీలో మాత్రం కేవలం 19 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉన్నారని విస్మయం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవ భవనాల కేటాయింపుల్లోనూ బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వం బీసీల కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ, వాటితో పెద్దగా ప్రయోజనం లేకపోయిందన్నారు.

-ఎమ్మెల్యే పాయల్ శంకర్




## తెలుగు వర్సిటీకి సురవరం పేరు

- చర్లపల్లి టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరుపెట్టాలని కేంద్రానికి లేఖ
- ప్రకృతి చికిత్సాలయానికి మాజీ సీఎం రోశయ్య పేరు పెడతాం
- వైశ్యులంటే మాకూ గౌరవం ఉంది..
- పొట్టి శ్రీరాములు చేసిన కృషిని తక్కువగా చూడటంలేదు
- శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- ఉభయసభల్లో బిల్లుకు ఆమోదం

**హైదరాబాద్, మార్చి 17:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయానికి తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతా పరెడ్డి పేరు పెడుతున్న ట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుతో

మిగతా 2వ పేజీలో ⏭



## పోలీసుల దూకుడు.. 11 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు

**హైదరాబాద్, మార్చి 17:** బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఫోకస్ చేశారు. ప్రధానంగా యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఐపీఎస్ అధికారి, ప్రస్తుత ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. తాజాగా పదకొండు మంది సెలబ్రిటీలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో విష్ణుప్రియ, సుప్రిత, రీతుచౌదరి, హర్షసాయి, టేస్టీ తేజ, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, అజయ్, కిరణ్ గౌడ్, భయ్యా సన్నీ యాదవ్, సుధీర్ రాజు సహా పలువురు ఉన్నట్లు

మిగతా 2వ పేజీలో ⏭




## సునీత రాకకు ముహూర్తం ఖరారు

రేపు తెల్లవారు జామున 3:27 గంటలకు భూమ్మీదకు...

ప్రకటించిన అమెరికా అంతరిక్ష సంస్థ

ట్రంప్, మస్క్‌కు వ్యోమగాముల కృతజ్ఞతలు

**వాషింగ్టన్, మార్చి 17:** స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో ఉత్పన్నమైన సమస్యల కారణ తొమ్మిది నెలలపాటు అంతరిక్ష అంతర్జాతీయ కేంద్రం(ఐఎస్ఎస్)లోనే ఉండి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మీదకు చేరేందుకు ముహూ ర్తం ఖరారైంది. అమెరికా కాలమానం ప్రకారం మం సాయంత్రం 5:57 గంటలకు( భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27 గంటలకు)

మిగతా 2వ పేజీలో ⏭



## కేటీఆర్‌తో ఎమ్మెల్సీ మల్లన్న భేటీ

**హైదరాబాద్, మార్చి 17:** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఈ రోజు నాలుగో రోజు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో అసెంబ్లీలోని ఎల్పీలో భేటీ అయ్యారు. కాగా ఈ రోజు అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ రోజు అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత.. సీఎం రేవంత్ రెడ్డిని నిలదీయడానికి తనకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్సీ మల్లన్న, కేటీఆర్‌ను కోరారు. అలాగే.. బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీని కోరారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలు ముందు మల్లన్న.. ఓ వర్గం నేతలపై తీవ్ర స్థాయి వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లగా.. పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినందుకు మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తిన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను ఏకం చేస్తూ.. వారి హక్కుల కోసం ఉద్యమం చేస్తున్న సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను ఏకం చేస్తూ.. వారి హక్కుల కోసం ఉద్యమం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.




## అర్హులకే పథకాలు

### అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడపాలనుకోవడం లేదు.. మంత్రులను తొలగిస్తేనే పాలనపై పట్టున్నట్లా..: సీఎం

**హైదరాబాద్, మార్చి 17:** పరిపాలనను ప్రక్షాళన చేస్తూ పారదర్శక విధానాలతో తమ ప్రభుత్వం ముందుకు వెళు తున్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వంలో అర్హులైన వారికే పథకాలు అందుతాయ న్నారు. పథకాల అమలులో పారదర్శకంగా ఉం డాలని.. అప్పుడే ప్రజలకు మెరుగైన పాలన అం దించగలుగుతామన్నారు. ప్రభుత్వ ఆదాయం తగ్గినా.. అప్పులు పెరిగినా ధైర్యాన్ని కోల్పోలేదని సీఎం పేర్కొన్నారు. అబద్ధాల ప్రాతిపదికన ప్రభుత్వాన్ని నడపదలచుకోలేదన్నారు. అందుకే దుబారా తగ్గించి ఒక ప్రణాళిక ప్రకారం ముం దుకు వెళుతున్నామని సీఎం స్పష్టం చేశారు. రూ. 6 వేల కోట్లతో 5 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయం త్రం అసెంబ్లీ ఆవరణలో రాజీవ్ యువ వికా సం పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచే కార్యక్రమాన్ని ఇదే ప్రాంగణంలో ప్రారంభిం చుకున్నామని.. ఈ 15 నెలల్లో 57 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామని ఆయన తెలిపారు. 50 లక్షల కుటుంబాల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వెలుగులు చూస్తున్నామన్నారు. 43 లక్షల కుటుంబాలు రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 1 కోటి 30 – మిగతా 2వ పేజీలో

## తెలుగు వర్సిటీకి సురవరం పేరు

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనాప రమైన సమస్యలు ఉత్పన్న మయ్యే అవకాశముందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలి పారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని, అందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి లేఖ రాశారు. నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు మాజీ సీఎం రోశ య్య పేరును పెట్టడమే కాకుండా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సోమవారం తెలు గు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదిస్తూ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలోనూ, మండ లిలోనూ బిల్లును ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలు కలుషి తమయ్యాయో, నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదని, కొందరు కావాలని కులం ప్రస్తావన తీసుకొస్తున్నారన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని, ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లను వర్సిటీలు, సంస్థలకు పెట్టుకుంటున్నామని, రాష్ట్ర పునర్విభజన తర్వాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర పదవుల్లో ఉన్నవా రు కూడా ఇలా చేయడం సమంజసం కాద ని హితవు పలికారు.

**గతంలోనూ పేర్లు మార్చుకున్నాం..**

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని, ఇది ఎన్టీఆర్‌ను అగౌరవపరిచినట్టు కాదని, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని, వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి తెలంగాణ ఏర్పడ్డాక కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుపెట్టుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామని, ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకున్నట్లు చెప్పారు.

## 11 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. వీరంతా పదే పదే బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారని పోలీసులు మండిపడుతున్నారు. దీంతో యువత చెడు దారిన పోయే ప్రమాదం ఉండటంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అలాంటి వారందరి జాబితాను సిద్ధం చేసి కేసులు నమోదు చేస్తున్నారు. కాగా, ఇటీవలే సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్‌పై సజ్జనార్ ఉద్యమం ప్రారంభించారు. ఇందులో చాలా మంది సెలబ్రిటీలు భాగస్వాములపై యువత చెడు దారిపట్టకుండా మోటివేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. తాను ఎవరిపైనా వ్యక్తిగతంగా పోరాటం చేయడం లేదు.. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించి పబ్బం గడుపుకొంటోన్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లతో మాత్రమే పోరాడుతున్నాను. వారు లక్షలాది మందిని తప్పుదారి పట్టిస్తున్నారు. జీవితాలను నాశనం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ఆలస్యం కాకముందే మేల్కొండి. బెట్టింగ్ యాప్స్‌కు వ్యతిరేకంగా నాతో కలిసి పోరాడండి అని సజ్జనార్ పిలుపునిచ్చారు.

## సునీత రాకకు ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

సునీత, విల్మోర్‌లు భూమ్మీదకు చేరనున్నారు. ఈ వి షయాన్ని అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) ప్రకటించింది. సునీత, విల్మోర్‌లతోపాటు మరో ఇద్దరు వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొచ్చే స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ క్యాప్సూల్ ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలా ల్లో మంగళవారం సాయంత్రం దిగనున్నట్టు పేర్కొంది. వ్యోమగాములను తొలుత బుధవారం నాడు భూమి మీదకు తీసుకురావాల ని భావించినప్పటికీ వాతావరణ పరిస్థితుల అనుకూలత వల్ల తమ ప్రణాళికను మంగళవారమే అమలు చేయాలని నిర్ణయించుకు న్నట్టు వెల్లడించింది. అంతేకాకుండా సునీత, విల్మోర్‌లను భూమ్మీదకు తీసుకొచ్చే ప్రక్రి య అమెరికా కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 10:45 గంటలకు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ హ్యాచ్ మూసివేత ప్రక్రియతో ప్రారంభంకానున్నట్టు తెలిపింది.

**ట్రంప్, మస్క్‌కు కృతజ్ఞతలు:** భూమ్మీదకు వస్తున్న సందర్భంగా డొనాల్డ్ ట్రంప్, స్పేస్‌ఎస్ అధినేత ఎలాన్ మస్క్‌కు వ్యోమగాములు సునీతా విలియ మ్స్, బుచ్ విల్మోర్ కృతజ్ఞతలు తెలియజేశారు. తమను భూమి మీదకు తీసుకొచ్చేం దుకు ఇరువురు నేతలు చేసిన ప్రయత్నాలను ఓ వీడియో ద్వారా అభినందించారు.

## అనుమతి లేకుండా మహిళల ఫొటోల వినియోగం ఆందోళనకరం

### కేంద్రం, తెలంగాణ సహా 4 రాష్ట్రాలకు బాంబే హైకోర్టు నోటీసులు

**ముంబై, మార్చి 17:** ఎలాంటి అనుమతి తీసుకోకుండా మహిళల ఫొటోలను ప్రకటనల్లో ఉపయోగించడం చట్టవ్యతిరేకమని బాంబే హైకోర్టు వ్యాఖ్యానించింది. వాటిని ప్రభుత్వ ప్రకటనల్లో ఉపయోగించినా అది' వాణిజ్యపర దోపిడీ' కిందకే వస్తుందని తెలిపింది. ఎలాంటి అంగీకారం తీసుకోకుండానే తన ఫొటోను ప్రభుత్వ ప్రకటనల్లో ఉపయోగించారని పేర్కొంటూ నమ్రత అంకుశ్ కవాలే అనే మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జి.ఎస్.కులకర్ణి, జస్టిస్ అద్వైత్ సేత్నాల ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. సమాధానం చెప్పాలంటూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిసా రాష్ట్రాల ప్రభుత్వాలు, కాంగ్రెస్ పార్టీ, అమెరికాకు చెందిన షట్టర్‌స్టాక్ వెబ్‌సైట్, టోటల్ డెంటల్ కేర్ ప్రైవేటు లిమిటెడ్, సంబంధిత ఫొటోగ్రాఫర్, ఇతరులకు నోటీసులు పంపించింది. ఈ నెల 24లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. నమ్రత కవాలే గ్రామానికే చెందిన తుకారాం కార్వే అనే ఫొటోగ్రాఫర్ ఆమె ఫొటో తీశాడు. ఆమె నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే షట్టర్‌స్టాక్ వెబ్‌సైట్‌లో పెట్టాడు. దాంతో ఆమె ఫొటోను ఉపయోగించుకొని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలు విడుదల చేయడంతో పాటు, హోర్డింగ్‌లు కూడా పెట్టాయి. తన అనుమతి లేకుండానే ఫొటోలను ఉపయోగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆమె పిటిషన్ దాఖలు చేశారు. ఇకపై తన ఫొటోను ఉపయోగించకూడదంటూ ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు.. కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు



**హైదరాబాద్, మార్చి 17:** హైడ్రాపై అధికార పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఇవాళ అనిరుధ్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, ఆయన రెస్పాడ్ కావడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యేకే స్పందించకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎంకు ఫిర్యాదు చేస్తానన్నారు. ఖాజాగూడలోని కొత్తకుంటలో వంశీరాం బిల్డర్లు నిర్మాణాల విషయంలో ఇటీవల హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# అర్హులకే పథకాలు



(మొదటి పేజీ తరువాయి)

లక్షల నాణ్యమైన చీరలు అందించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 29,500 ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యు త్ అందిస్తున్నామని.. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాలల నిర్వహణ ఆడబిడ్డల కు అప్పగించామని పేర్కొనారు. కులగణన సమాజానికి ఎక్స్‌రే లాంటిదని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. కులగణన నిర్వహించి ఇవాళ బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించుకుంటున్నా మన్నారు. కులగణనలో బీసీల లెక్క 56.36 శాతంగా తేలిందని.. వారికి 42 శాతం రిజర్వేషన్లు అందించాలన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు బిల్లును కూడా సభ ముందుకు తీసుకొచ్చామన్నారు. దీనిని ఆమోదించుకుని ఎస్సీలకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

**ఆదాయం పెంచే ప్రయత్నాలు..**

ఇసుక, ఇతర విధానాలను స్ట్రీమ్ లైన్ చేస్తూ ప్రభుత్వ ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తున్నామని.. గతంలో ఇసుకపై రోజుకు ప్రభుత్వానికి రూ. కోటిన్నర ఆదాయం వస్తే.. ఇవాళ ఇసుక ఆదాయం రూ. మూడున్నర కోట్లకు పెరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు. పన్నుల వసూలులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. నిరుద్యోగ సమస్యను 8.8 నుంచి 6.6 శాతానికి తగ్గించినట్లు వెల్లడించారు. ద్రవ్యోల్బణంలో 1.3 శాతంతో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. ఇవి తాము చెప్పే గణాంకాలు కావని.. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించిన గణాంకాలన్నారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామని సీఎం పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ, టీచర్ల బదిలీలు ఎలాంటి ఆరోపణ లేకుండా పారదర్శకంగా నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

**రూ. 50వేల నుంచి రూ. 4 లక్షల వరకు రాజీవ్ యువ వికాసం రుణాలు..**

రాజీవ్ యువ వికాసం ద్వారా రూ. 50వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించుకున్నామని సీఎం తెలిపారు. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కలిగించవచ్చన్నారు. నేటి నుంచే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని ఏప్రిల్ 4 వరకు అప్లై చేసుకోవచ్చాన్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల మంజూరు ఉంటుందని.. జూన్ 2న లబ్ధిదారుల జాబితా ప్రకటిస్తామని అన్నారు. నిజమైన నిరుద్యోగులకు ఈ పథకం అందాలన్నారు. ఇది పార్టీ పథకం కాదు.. ప్రజల పథకంటూ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి పక్ష ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇప్పటికీ పాలనపై పట్టు లభించలేదని కొందరు అంటున్నారని.. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తే పట్టు ఉన్నాట్లా.. అధికారులను తొలగించడం, బదిలీ చేయడం చేస్తేనే పట్టు ఉన్నట్లా అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధికి దోహదపడాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**ఎవరి కోసం..**

రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికా సానికి మార్చి 17 నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించను న్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.

కేటగిరి-1: రూ. లక్ష వరకు రుణం, 80% రాయితీ.

కేటగిరి-2: రూ. 2 లక్షల వరకు సాయం, 70% రాయితీ.

కేటగిరి-3: రూ. 3 లక్షల వరకు సాయం, 60%రాయితీ.




## కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఓ చిత్తు కాగితం

**వివాహానికి తులం బంగారం ఏమైంది?**

**విద్యార్థినులకు స్కూటీలు ఎప్పుడిస్తరు?**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్, మార్చి 17:** కాంగ్రెస్ మేనిఫెస్టో ఓ చిత్తుకాగి తమని, రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను గమనిస్తే ఈ విషయం తెలిసిపోతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దుయ్యబట్టారు. శాసనమండలిలో సో మవారం ఆమె మాట్లా డుతూ.. మహిళలను మోసగించి ఓట్లు రాబట్టేందుకే కాంగ్రెస్ ఎన్నికల ముందు లేనిపోని హామీలిచ్చిందని, ఇప్పు డు వాటిని అమ లు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల పెండ్లికి తులం బంగా రం, మహిలకు నెలకు 2,500, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్న హామీ లు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కల్యాణమస్తు పథకం కింద ఆడపి ల్లల పెండ్లిళ్లకు రూ.లక్ష కానుకతో పాటు తులం బంగారం ఎప్పటి నుంచి ఇస్తారని నిలదీ శారు. ఆమె ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధాన మిస్తూ.. త్వరలోనే హామీలను అమలు చేస్తామని వెల్లడిం చారు. మంత్రి సమాధానానికి కవిత అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశాలు ముగిసిన అనంతరం ఆమె మం డలిలోని మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం గ్రూప్- 1,2,3 పరీక్షల పేపర్లను రీవాల్యూయేషన్ చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షలపై వేలాది మంది అభ్యర్థులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, ప్రభు త్వం వారి అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉం దన్నారు. ఇప్పటివరకు గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ జాబి తాను వెల్లడించకపోవడం నోటిఫికేషన్ నిబంధనలకు విరుద్ధ మని వ్యాఖ్యా నించారు. రైతులు పండించిన మిర్చి క్వింటాకు రూ.25 వేల చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం తోటి బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తో కలిసి మిర్చి ధరలు పతనంపై మండలి ఆవరణలో నిరసనకు దిగారు.

## నిరంకుశ ధోరణి

### ఓయూ ఉత్తర్వులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్, మార్చి 17:** ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు తెలపడంపై నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీచేయడం అప్రజా స్వామికమని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షు డు కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ఉద్యమంలో, విద్యార్థుల హక్కులకు సంబంధించిన ఎన్నో పోరాటాల్లో కీలకపాత్ర పోషించింది ఓయూ విద్యార్థు లేనని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలపడం పౌరుల ప్రాథమిక హక్కు గా పేర్కొన్నారు. కనీస విద్య, నివాస వసతులు కూడా కల్పించలేని ఉస్మాని యా వర్సిటీ యాజమాన్యానికి తమ ఆందోళన తెలియజేయడం తప్పెలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులు కనీసం నిరసన తెల పకుండా పోలీసుల పహారాలో అణచివేయాలని చూస్తే.. తెలంగాణ సమాజం చేతులు ముడుచుకొని కూర్చోదని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. ఇలాగే విద్యా ర్థుల హక్కులను అణిచివేయడానికి ప్రయత్నించిన కేసీఆర్‌ను ఫాంహౌజ్‌కే పరిమితం చేశారని అన్నారు. ఒంటెత్తు పోకడలతో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే గద్దెదించడం తెలంగాణ విద్యార్థి, యువతకు పెద్ద విషయం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ పోకడలకు పోకుండా విద్యా ర్థుల హక్కులను హరించేలా విడుదల చేసిన సర్క్యులర్ వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ వేధింపులను ఆపాలని, వారిపై పోలీసు నిర్బంధాన్ని ఉపసంహరించుకోవాలని ఆ యన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఓయూ విద్యార్థులకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తోందన్నారు.

## ఆత్మహత్యలు ఆపకుండా అందాల పోటీలా?

**ఆటో డ్రైవర్లు, అన్నదాతల ఆత్మహత్యలతో రాష్ట్రం అల్లాడుతుంటే 250 కోట్లతో అందాల పోటీలా...**

**బంగారం లాంటి రాష్ట్రాన్ని రేవంత్ కుప్పకూల్చిండు**

**క్యాన్సర్‌తో పోల్చి తెలంగాణను నాశనం చేసిండు**

**రాష్ట్ర ఆదాయం రూ.71 వేల కోట్లు తగ్గిందని ఒప్పుకొని ముఖ్యమంత్రే అప్రూవర్‌గా మారిండు**

**రేవంత్ దాటిన రేఖలపై మేమూ మాట్లాడగలం**

**మేం నోరిప్పితే ఆయనకు ఇంట్లో అన్నం పెట్టరు!**


**తనదాకా వస్తే నీతిసూత్రాలు.. నైతిక విలువలా?**

**కేసీఆర్‌పై ద్వేషంతో రైతులపై పగ సాధిస్తున్న సీఎం**

**రేవంత్ ఢిల్లీకి 40 సార్లు కాకుంటే 400 సార్లు పోయి మోదీ, రాహుల్‌గాంధీ కాళ్లు పట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు**

**మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్**

*రాష్ట్రంలో వ్యవసాయం, పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతు న్నాయని ప్రభుత్వం గొప్పలు చెప్తుంటే మరి ఆదాయం ఎట్ల తగ్గింది? బంగారం లాంటి రాష్ట్రాన్ని అప్పజెప్తే, క్యాన్సర్ అంటూ మాట్లాడి రేవంత్ సర్వనాశనం చేసిండు. ఏ రంగాల్లో వృద్ధి పెరిగిందో ఈ బడ్జెట్‌లో చెప్పాలె. రాష్ట్రానికి రూ.71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని చెప్పి బడ్జెట్‌కు ముందే రేవంత్ తన నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారిండు.*



*ఓ వైపు రైతులు, ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలతో అల్లాడుతున్న రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించటం సిగ్గుచేటు. ఆ అందాల పోటీలతో ఊరూరా బ్యూటీపార్లర్లు ఏమైనా పెడుతరా? వాటి వల్ల ఎవరికి లాభమో సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలె. రాష్ట్రం తీవ్ర కరెంట్, వ్యవసాయ సంక్షోభంలో చికుకుంటే.. సర్కారు ఫోకస్ మొత్తం అందాల పోటీల మీద పెట్టడం విషాదకరం.* **-కేటీఆర్**

**హైదరాబాద్, మార్చి 17:** రైజింగ్ తెలంగాణ అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వంలో రూ.71 వేల కోట్ల ఆదాయం ఎందుకు తగ్గిందో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. 'తెలంగాణ రైజింగ్ అంటూనే ఈ తగ్గింపు ఏమిటి? ఇది ముమ్మాటికీ తెలంగాణ ఫాలింగ్. ఇంతకంటే రాష్ట్రానికి ఘోరమైన అవమానం ఇంకోటి ఉండదు' అని ధ్వజమెత్తారు. బంగారం లాంటి తెలంగాణను క్యాన్సర్‌తో పోలుస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం అసెంబ్లీ లాబీలో కేటీఆర్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రేవంత్ అనుసరిస్తున్న తీరును, చేస్తున్న పాలనను తూర్పారబట్టారు. రాష్ట్ర ఆదాయం రూ.71 వేల కోట్లు తగ్గినట్టు సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయం, పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతున్నాయని ప్రభుత్వం గొప్పగా చెప్తుంటే మరి ఈ అదాయం ఎలా తగ్గిందని ప్రశ్నించారు. బడ్జెట్ కన్నా ముందే రేవంత్‌రెడ్డి నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయం తగ్గిందని తన ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని ముఖ్యమంత్రే ఒప్పుకొన్నారని ఉదహరించారు. సీఎం రేవంత్‌కు నిర్మించటం చేతకాదని, కూలగొట్టడమే తెలుసని ఎద్దేవా చేశార. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే తెలివి సీఎంకు లేదని దెప్పిపొడిచారు. 'గాల్లో మేడలు కట్టడం లేదు. మేము వాస్తవిక బడ్జెట్ పెడ్తున్నమని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార గొప్పగా చెప్పిండ్రు. కానీ, జరుగుతున్నదేమిటి?' అని ప్రశ్నించారు. అసెంబ్లీలో విలువలు అని చిలక పలుకులు మాట్లాడిన రేవంత్.. స్టేషన్ ఘన్‌పూర్‌లో బజారు భాష మాట్లాడిండు. మాకు అంతకన్నా దిగజారుడు భాష తెలుసు. మేము తలుచుకుంటే రేవంత్ బట్టలు విప్పగలం. రేవంత్ దాటిన రేఖలు.. తారలు.. వాణీల గురించి మాట్లాడగలం. మేము నోరు విప్పితే రేవంత్‌కు ఇంట్లో అన్నం కూడా పెట్టరు. ఇంకా ఎకువ మాట్లాడితే ఫొటోలు కూడా బయట పెడుతం. రేవంత్ సెల్ఫ్ డ్రైవింగ్ కథలు, ప్రైవేట్ కార్ల వివరాలన్నీ చెప్తం.

# ఇంకెంత మంది సామాన్యులు మోసపోయాక ప్రభుత్వ భూములను కాపాడుతారు

## –ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ మార్చ్ 17(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో నేడు సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పొట్రు కలిసి గాజులరామారంలో మరియు కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి వివరించి గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర అయినప్పటికీ గాజులరామారంలో జరిగిన కబ్జాల పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తిరిగి సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని దీనికి కారణం రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొనసాగుతున్నాయని, కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒకవేళ కబ్జాలను అరికట్ట లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలను డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని,అదేవిధంగా పేద ప్రజలు కూడా సంతోషపడతారని కావున దీనిపైన ఏదో ఒక రకమైనటువంటి చర్యలు కచ్చితంగా తీసుకోవాలని వారు కలెక్టర్ ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కచ్చితంగా ఆ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని,చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని అవి కచ్చితంగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు ఇచ్చి స్థలాలు తీసుకొని మోసపోవద్దని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహా రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు

## ముఖ్య అతిథిగా హాజరైన హయత్ నగర్ సీఐ



ఎల్బీనగర్, వాయిస్ టుడే: పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటి పరిధిలోని పసుమాముల గ్రీన్ సిటీ కాలనీలో రంజాన్ పండుగ సందర్భంగా కాలని అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ముస్లీం పెద్దలు షేక్ వలి, సలీం, ఖాదర్లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి అనుబంధం కొనసాగిస్తూ, మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మతపరమైన వేడుకలను కలిసి జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందన్నారు. కాలనీలోని హిందూ, ముస్లిం కుటుంబాలన్నీ కలిసి ఒకే చోట ఆస్వాదించిన ఈ ఇఫ్తార్ విందు, మత సామరస్యానికి చక్కటి ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగరాజ్, కళ్యాణ్, గోవిందరావు, కృష్ణ గౌడ్, బ్రహ్మనాయుడు, శ్రీకాంత్, సత్యనారాయణ, వంశీ, లింగా నాయక్, లింగాస్వామి, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాసం విరమించిన వారికి హబీబ సుల్తానా చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం..



జూబ్లీహిల్స్ 17 మార్చ్( వాయిస్ టుడే): రంజాన్ మాసం నడుస్తున్న నేపథ్యంలో బోరబండ సైడ్ 3 కాలనీ ప్రధాన రోడ్ పక్కన జునైద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్, విందు లో అన్నదాన కార్యక్రమంలో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై అన్నదాన కార్యక్రమం లో పాల్గొని అన్నం వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్. ఫయాజ్, జునెద్, షేక్ అలీ, ఖాజా.. తదితరులు పాల్గొన్నారు.



## గూడెం వారి వివాహ విందుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

పటాన్చెరు : పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఐజి సత్యనారాయణ, రోహిన్ రెడ్డి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ కార్యక్రమంలో హాబీబా సుల్తానా



బోరబండ సైడ్ 3లో దావతే ఇఫ్తార్ ఏర్పాటు చేసిన సుభాన్ కాంగ్రెస్ లీడర్ ముఖ్యతిధులుగా విచ్చేసిన బోరబండ కార్పొరేటర్ సతీమణి మహిళా కాంగ్రెస్ లీడర్ హబీబ సుల్తానా.. ప్రజలతో కలిసి ఉపవాసం విరమించారు. తమ చేతులమీదుగా అన్నం వడ్డించారు... ఈ కార్యక్రమంలో రవీనాయుడు. సరళ. మునీర్..ఇబ్రహీం.. మధు సాయి.. ఏజాజ్ బేగ్.. బషీర్.. జకేర్. శివ. బాలరాజ్.. శ్రవణ్. ఇతరులు పాల్గున్నారు..

# బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి: సభావట్ కళ్యాణ్



ఎల్బీనగర్, వాయిస్ టుడే: రాబోవు ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని %ూదీవూ% స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ సభావట్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సోమవారం సిటీ కళాశాలలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు.

తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు BC, SC,ST బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు.

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు.

గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా కూడా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు, ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు.

చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు,%ఞ×% కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.

రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు. 3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు %ఎజ% లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్లను నియమించలేదన్నారు. రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,%ఞ×%, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డులను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు.

వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల అధ్యక్షులు జితేందర్, నగర కార్యదర్శి రవితేజ , విద్యార్థి నాయకులు సంతోష్ ,సందీప్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏడవ రోజు నిరసన

వాయిస్ టుడే న్యూస్, మార్చి 17 బోడుప్పల్ : మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం మేడిపల్లి మండల కేంద్రం బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల , కార్పొరేషన్ అధ్యక్షులు బండారి సాయి మాదిగ, మైసగాళ్ళ శివ మాదిగ

చేపట్టిన నిరసన 7 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణను వాయిదా వేయడానికి మాలలు ఒత్తిడి మేరకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తున్నట్లుగా కనబడుతున్నదని, వెంటనే అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ నిరసన దీక్షలో నత్తి మైసయ్యా, చిన్నిగాళ్ల శ్రీకాంత్ మాదిగ ,గడ్డం రాజు ,చిందు స్వామి మాదిగ ఉప్పరి కృష్ణ మాదిగ ,ఉప్పరి సుధాకర్ మాదిగ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో మండల విద్యాధికారి కార్యాలయం ప్రారంభం



వాయిస్ టుడే న్యూస్, మార్చి 17 మేడిపల్లి : మేడిపల్లి మండల విద్యాధికారి నూతన కార్యాలయాన్ని సోమవారం ఎంఈఓ జి. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈ ఓ ను మండల పిఆర్.టి.యు.టి ఎస్ అధ్యక్షులు ఇ.వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎ. అనిల్ కుమార్, పెద్ది దామోదర్ లు శాలువాతో సత్కరించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ, విద్యా సంస్థలు, విద్యార్థులకు అందుబాటులో ఉండేందుకు కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండేందుకు సౌకర్యం గా ఉంటుందన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి బూరుగుపల్లి యువకుడు ఎంపిక



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 17: బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన మ్యాన జగదీష్ టిజిపిఎస్సి ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ఉద్యోగానికి ఎంపికయ్యాడు. జగదీష్ తండ్రి భాస్కర్ తల్లి శారద బీడీ కార్మికులు. ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసిన జగదీష్ 2023లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి పరీక్ష రాశాడు కార్మిక కుటుంబానికి చెందిన జగదీష్ ఉద్యోగానికి ఎంపి కావడంతో స్థానికులు అభినందించారు




## ఘనంగా వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ ఫేర్వెల్ పార్టీ

హైదరబాద్, రామంత్ పూర్ , శ్రీనివాస పురం లో గల మిహిర బాంక్వెట్స్ హల్ వేడుకలు నిర్వహించారు.సంస్థ చైర్మన్ కబీర్ మాట్లాడుతూ విద్యార్థలు బాగా చదివి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని కోరారు.. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి..



## నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి : మాజీ డిప్యూటీ మేయర్

కుత్బుల్లాపూర్ మార్చ్ 17(వాయిస్ టుడే) నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 37,500/- రూపాయల విలువగల "సీఎం సహాయనిధి" శివాని, ( రామచంద్రం) లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,సీనియర్ నాయకులు రవి కాంత్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు.



## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 17(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. నియోజవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను సత్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే సంక్షేమం,కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి,కాంగ్రెస్ అంటేనే జీవన ఉపాధికల్పన అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ధర్నాలతో దద్దరిల్లిన ఓయూ...

## గీతం పరిశోధక విద్యార్థి ఎన్.శ్రీనివాస్‌కు డాక్టరేట్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని గణిత విభాగం పరిశోధక విద్యార్థి ఎన్.శ్రీనివాస్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'బీజ గణిత విధానంలో వైబ్రేషనల్ హామిల్టోనియన్ ఉపయోగించి పాలిటామిక్ అణువుల వైబ్రేషనల్ ఫ్రీక్వెన్సీలను అధ్యయనం' చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ స్కూల్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.విజయశేఖర్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాస్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రం, అనువర్తిత గణితం, మాలిక్యులర్ స్పెక్ట్రోస్కోపీని అనుసంధానించే ఒక వినూత్న అధ్యయనాన్ని నిర్వహించారు. ఆయన పరిశోధన వైబ్రేషనల్ హామిల్టోనియన్ లను మోడల్ చేయడానికి సమరూప-అడాప్టెడ్ వన్-డైమన్షనల్ లై బీజగణిత చట్రాన్ని ఉపయోగిస్తుంది. డైక్లోరిన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, ఆక్సిజన్ డైఫ్లోరైడ్, సిలేన్, నాఫ్తలీన్ వంటి పాలిటామిక్ అణువులలో ప్రాథమిక, అధిక ఓవర్ టోన్ పౌన:పున్యాల ఖచ్చితమైన గణనలను అనుమతిస్తుంది. అంతేకాక, పర్యావరణ పర్యవేక్షణ, వాతావరణ రసాయన శాస్త్రం, పదార్థ శాస్త్రం, ఔషధాలలో విస్తృత ప్రభావాన్ని చూపుతుంది. పరమాణు కంపనాల అవగాహనను అభివృద్ధి చేయడం ద్వారా, ఆయన పరిశోధన స్థిరమైన సాంకేతికతలు, రసాయన విశ్లేషణలలో అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది. డాక్టర్ శ్రీనివాస్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్, గణిత శాస్త్ర విభాగాపతి డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సాయి సేవా హమాలీ సంఘ్‌లో పదవి విరమణ పొందిన కార్మికుడు చున్ను మియా వీడ్కోలు సమావేశం



కూకట్ పల్లిబీ మార్చ్ 17(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ పరిధిలోని గుడ్స్ షెడ్ రోడ్డు లోని సాయి సేవా హమాలీ సంఘ్ లో పదవీ విరమణ పొందిన కార్మికుడు చున్ను మియా వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐఎన్టీయుసీ వైస్ ప్రెసిడెంట్ కాస నర్సింహా యాదవ్ అలాగే ఇటీవల నూతనంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐఎన్టీయుసీ వైస్ ప్రెసిడెంట్ నియమతులైన కాస నర్సింహా యాదవ్ కు సాయి సేవ సంఘ్ తరపున కార్మిక నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రాజు, శేషు, అరుణ్, బాబా, యాదగిరి, వీరేశం, హుస్సేన్, మల్లప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెర్వు పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్

### ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను, తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డును పరిశీలిస్తూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని యస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. జిల్లాలో అధికంగా పటాన్ చెర్వు, అమీన్పూర్ ప్రాంతాలలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ నేరాలలో విద్యావంతులే అధికం అని సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగుల తాకిడి, స్కూల్స్, కళాశాల బస్సుల వలన అధిక ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, దీనిని అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఓ కు పలు సూచనలు చేశారు.

సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ.. అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు సిబ్బంది 24ి7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.

## ఓయూ సమస్యలపై ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం....

సికింద్రాబాద్,మార్చి17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు సోమవారం రోజు ఓయూ విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థులకు ఫెలోషిప్, ఉచిత భోజన వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఓయూలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ,1000 కోట్లు కేటాయించాలని కోరారు. ఓయూ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ స్టడీ సెంటర్ ను స్థాపించాలని విజ్ఞప్తి చేశారు. రీసెర్చ్ స్కాలర్స్ , విద్యార్థులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, వలిగొండ నరసింహా, సొందే అన్సర్, అజయ్ సామ్రాట్, నందు, ఆరెకంటి శ్రీకాంత్, కొప్పు శ్రీశైలం, వంశీ, చెరుకుపల్లి అనిల్ మాదిగ తదితరులు వినతి పత్రం సమర్పించారు.



## ధర్నాలతో దద్దరిల్లిన ఓయూ...

### విద్యార్థి నాయకుల అరెస్టులు....

### సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలనీ విద్యార్థి సంఘాల డిమాండ్.......



సికింద్రాబాద్, మార్చి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, ఆందోళనలను నిషేధిస్తూ యూనివర్సిటీ అధికారులు జారీచేసిన సర్క్యులర్ పై సోమవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ అనేకమంది విద్యార్థుల ర్యాలీలు, ధర్నాల తో దద్దరిల్లిపోయింది. ఓయూ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సర్క్యులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీ విద్యార్థి, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తూ యూనివర్సిటీలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు చేపట్టారు. ఓయూ బంద్ కు పిలుపునిచ్చిన నాయకులను ఉదయం నుండే ముందస్తు అరెస్టులు చేశారు. నిరసన ర్యాలీ చేపట్టిన విద్యార్థులను అరెస్టు చేసి అంబర్ పేట్, నల్లకుంట, ఓయూ పోలీస్ స్టేషనులకు తరలించారు.. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ...వందేమాతర ఉద్యమం నుండి ఎన్నో అస్తిత్వ, ఆత్మగౌరవ, ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమం వరకు అనేక ఉద్యమాలకు పురుడు పోసింది ఉస్మానియా యూనివర్సిటీ అని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి దేశానికే దిక్సూచిగా నిలిచిన ఉస్మానియా యూనివర్సిటీలో అధికారులు ఆంక్షలు విధించడం సరికాదన్నారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ అప్రజాస్వామిక వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. తక్షణమే యూనివర్సిటీ అధికారులు జారీచేసిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమైక్యాంధ్ర పాలనలో కూడా ఎన్నడు ఇలాంటి ఆంక్షలు చూడలేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ ఇలాంటి సర్క్యులర్ పెట్టి ఉంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీకి దళిత విసి ని నియమిస్తే మేలు జరుగుతుంది అనుకుంటే, ఆంక్షలు పేరుతో విద్యార్థుల హక్కులను కాలరాయడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించమంటే ఓయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో విద్యార్థి, ఉద్యోగుల, అధ్యాపకుల సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని విసి సమస్యలను పరిష్కరిస్తే తాము ఉద్యమాలు ఎందుకు చేస్తామని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలంటే ఓయూ వైస్ ఛాన్సలర్ కి పట్టింపే లేదని దుయ్యబట్టారు. నియంతృత్వంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సర్క్యులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## బిర్యానీలో బొద్దింక......

### నెక్లెస్ రోడ్‌లోని రైలు కోచ్ రెస్టారెంట్‌లో నిర్వాహకం....



సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): చూడడానికి హోటల్ బాగుందని కిరణాలు గొంతే భోజనంలో బుద్ధికి వచ్చిన సంఘటన నెక్లెస్ రోడ్ లోని రైలు కోచ్ రెస్టారెంట్ లో జరిగింది. విజయ్ అనే వ్యక్తి తన ఫ్రెండ్స్ తో కలిసి సోమవారం మధ్యాహ్నం భోజనానికనీ నెక్లెస్ రోడ్ లోని రైలు కోచ్ రెస్టారెంట్ లోనికి వెళ్లారు. బయట లోపల చూడడానికి రైలు, రైలు కోచ్ లాగా హంగు ఆర్భాటాలతో ఉండడంతో బిర్యానీ కూడా అదే తరాల ఉంటుందని భావించి బిర్యానీ ఆర్డర్ చేశారు. బిర్యానీ రాగానే ఫ్రెండ్స్ తో కలిసి భోజనం చేస్తుండగా బొద్దింక ప్రత్యక్షమైంది. వెంటనే నిర్వాహకులను పిలిచి ఇదేమిటని ప్రశ్నించగా... తిరిగి తమ పై నే ఆవేశ పడుతున్నారని విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యం పై ప్రభావం చూపే ఇలాంటి పదార్థాల వల్ల హోటల్ నిర్వాహకులు కనీసం మాట్లాడకుండా కస్టమర్ మీదికి ఎదురు తిరగడం ఏమిటని, చేసేది ఏమి లేక విజయ్ తన మిత్రులతో కలిసి ఫుడ్ సేఫ్టీ అధికారులను సంప్రదించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ హోటల్స్ హంగు ఆర్భాటాలతో చూడడానికి బాగుందని వెళ్తే ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసినా రెస్టారెంట్ యాజమాన్య నిర్వాహకులు శుభ్రత పాటించే విషయంలో మాత్రం మారక పోవడం ప్రజల జీవితాలతో చెలగాట మాడమేనని అన్నారు. నగర హోటల్స్ పై నిఘా కరువైందని దీనితో నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా విచ్చలవిడిగా వ్యవరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటల్స్ పై దృష్టి సారించి తనిఖీలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



## మాలలకు అన్యాయం జరగకుండా చూడాలి

### తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక అధ్యక్షులు బేర బాలకిషన్

సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు వచ్చే విధంగా కృషి చేస్తూ మాలలకు అన్యాయం జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేర బాలకిషన్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శాసనమండలి సభ్యులుగా నూతనంగా ఎన్నికైన అద్దంకి దయాకర్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బేర బాలకిషన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాలల స్థితిగతులపై చర్చించారు. అనంతరం బేర బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణలోని 50 లక్షల మంది మాలల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలానే చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఎస్సీలకు ఇచ్చిన రిజర్వేషన్లు హామీని అమలు అయ్యేటట్లు చూడాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు శివకుమార్ దార సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని ఎస్సీ డిడి కార్యాలయం ముందు నిరాహార దీక్ష

### న్యాయ విచారణ జరిపించాలీ: దోమల మల్లయ్య




సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ లో పనిచేస్తున్న అధికారులకు తాను లంచాలు ఇవ్వడం లేదని కక్షగట్టి నాకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను ఇవ్వడం లేదని మనమాల ప్రొప్రైటర్ దోమల మల్లయ్య అన్నారు. సోమవారం చంద్ర విహార్ 8 వ అంతస్తు ఎస్సీ డీడీ కార్యాలయం ముందు పెండింగ్ బిల్లును చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మల్లయ్య సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, ఇతర అధికారులను బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదు నిలదీశారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ... తనతో పాటు మాన్ పవర్ సప్లై చేసిన మహేంద్ర మ్యాన్ పవర్ సర్వీసెస్, ఆదిత్య సెక్యూరిటీ ఫోర్స్ ఏజెన్సీకి బిల్లులు చెల్లించి, తనకు మాత్రం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. డిడి కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలను దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. అధికారులపై పూర్తిగా నమ్మకం కోల్పోయానని తక్షణమే ఉన్నతాధికారులు, డిప్యూటీ డైరెక్టర్ స్పందించి విచారణ అధికారిని నియమించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మన మాల ఏజెన్సీ బాత్ రూమ్ కడిగేవారు, వంట మనుషులు, డే అండ్ నైట్ వాచ్ మెన్ మ్యాన్ పవర్ సప్లై కి సంబంధించిన దాదాపు రూ.1 కోటి 9 లక్షల 68 వేల 753 రూపాయలు పెండింగ్ బిల్లు చెల్లించే వరకు దీక్ష కొనసాగుతుందని హెచ్చరించారు. బిల్లులు చెల్లించే వరకు కదిలేది లేదని ప్లకార్డును ప్రదర్శిస్తూ భీష్మించుకొని కూర్చున్నారు.

## విద్య రంగానికి 20% బడ్జెట్ కేటాయించాలి

### డాక్టర్ దిడ్డి సుధాకర్......



సికింద్రాబాద్, మార్చి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి 20% బడ్జెట్ కేటాయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆప్ రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో ధనిక రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ విద్య రంగంలో దేశంలో చివరి స్థానంలో ఉండడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ ప్రాముఖ్యతను గుర్తించాలని, ఈ బడ్జెట్ లో విద్యకు అధిక నిధులు కేటాయించవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల మూసివేతను తక్షణమే నిలిపివేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల సమస్యలను పరిష్కరించి, మౌలిక సౌరకార్యాలు కల్పించాలని కోరారు.ఖాళీగా ఉన్న టీచర్స్, లెక్చరర్స్, ప్రొఫెసర్ ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 90% పైగా ఉన్న అట్టడుగు వర్గాలు అభివృద్ధి పథంలో పయనించాలంటే విద్యకు అధిక నిధులు కేటాయించి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రేయింబర్సుమెంట్ కూడా వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే రాష్ట్ర విద్య కమిషన్ రిపోర్ట్ ను వెంటనే అమలు చేయాలి డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి సిఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండ

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్....



సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి సిఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం రోజు ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 19 మంది లబ్ధిదారులకు 7,20,000 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాది కుటుంబాలను సీఎం సహాయనిధి ద్వారా ఆదుకున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్, కొండా శ్రీధర్ రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, సాయి కృష్ణ, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ముఠా నరేష్, రాజేష్, కరీక కిరణ్, శ్రీధర్ చారి, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండీ కాంగ్రెస్ పార్టీలో చేరికలు

జూబ్లీహిల్స్ 17 మార్చ్ (వాయిస్ టుడే) ప్రజా ప్రభుత్వంలో బోరబండ డివిజన్లో ప్రజనాయకుడు బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు దూసుకెళ్తున్న సందర్భంగా ఆకర్షితులై భారత్ నగర్ బస్తి మాజీ అధ్యక్షులు మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహ్మద్ గౌస్ మొయినుద్దీన్ (ఖలీల్) తో పాటు బస్తీకి చెందిన 50 మంది బిఆర్ఎస్ కు చెందిన కార్యకర్తలు బోరబండ కార్పొరేటర్ మరియు హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి శ్రీమతి హాబీబా సుల్తానా చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో రాజప్ప, అక్తర్, మొయిన్,హమీద్,రహమాన్,సల్మాన్,పర్వీన్, షాహిన్ .. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అశోక్, ఖయ్యుమ్, భరత్ నగర్ బస్తీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ కాసుల, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో ప్రసంగం



"రఘుపతి రాఘవ రాజారాం
పతిత పావన సీతా రాం
సుందర విగ్రహ మేఘశ్యాం
గంగా తులసీ సాలగ్రాం
భద్రగిరీశ్వర సీతారాం
భక్త జనప్రియ సీతారాం
జానకి రమణా సీతారాం
జయ జయ రాఘవ రాజారాం"

అంటూ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో సోమవారం మధ్యాహ్నం బడ్జెట్ పై జరిగిన చర్చలో పాల్గొని ప్రసంగించారు.

**అధ్యక్ష మహోదయ్**

"దక్షిణ గంగ"గా పిలువబడుతున్న గోదావరి నది ఒడ్డున కొలువైన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం

""దక్షిణ అయోధ్య"" గా పేరొందినది.ఈ ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం మరింత అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం, రైల్వే లైన్ ఏర్పాటు చేయకపోవడాన్ని మీ దృష్టికి తెస్తున్న.ఈ పవిత్ర ఆలయం కేవలం ప్రార్థనా స్థలం మాత్రమే కాదు, మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి చిహ్నం.ఈ ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత గొప్పగా చాటి చెబుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కొత్తగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఏర్పాటు చేసిన విషయాన్ని తమరికి గుర్తు చేస్తున్న.ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు, ముఖ్యంగా శ్రీరామ నవమి సమయంలో. భద్రాచలం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిందిగా, సముచితమైన రీతిలో నిధులు కేటాయించడం మరింత గొప్పగా అభివృద్ధి చేయాల్సిందిగా సవినయంగా మనవి చేస్తున్న.

అధ్యక్షా.. రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ROBs), రోడ్ అండర్ బ్రిడ్జిలు (RUBs%): భూసేకరణ సమస్యలు, యుటిలిటీలను మార్చకపోవడం, రాష్ట్ర ప్రభుత్వాలతో ఖర్చు-భాగస్వామ్య ఒప్పందాలు లేకపోవడం వల్ల అనేక ROBలు, RUBలు ఆలస్యమవుతున్నాయి అధ్యక్ష ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు మధ్య ప్రవేశ ద్వారంగా ఉన్న ఖాజీపేట రైల్వే కూడలిని డివిజన్ గా ప్రకటించి, దాని సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవలసిందిగా ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్న.దక్షిణ మధ్య రైల్వేకు సింహభాగం తెలంగాణ నుంచే సుమారు 48% ఆదాయం సమకూరుతున్నది.దీన్ని దృష్టికి పెట్టుకుని మా రాష్ట్రంలోని రైల్వే స్టేషన్స్ లో ప్రయాణీకుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్న.సిద్ధిపేట-గొర్రాలగొడ్డి మార్గంలో చిన్న కోడూరు మండల కేంద్రంలో స్టేషన్,ప్లాట్ ఫారంలను ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తుండడాన్ని మీ ద్వారా రైల్వే మంత్రిత్వ శాఖను కోరుతున్న.

హైదరాబాద్ బొల్లారం యార్డ్ వద్ద లెవల్ క్రాసింగ్ 250 తెలంగాణ ప్రభుత్వం ఖర్చులను పంచుకోవడానికి ఇష్టపడకపోవడంతో ఆలస్యమవుతున్నది. లెవల్ క్రాసింగ్ 247 (మేడ్చల్-మల్కాజ్ గిరి)రాష్ట్ర ప్రభుత్వం భూమిని సేకరించకపోవడం వల్ల పెండింగ్‌లో పడింది. BP-8 నేరెడ్ మెట్ రోడ్ అండర్ బ్రిడ్జి రాష్ట్ర ప్రభుత్వం అప్రోచ్ రోడ్ల కోసం పార్ట్ ఎస్టిమేట్ సమర్పించకపోవడంతో ఆలస్యమైంది. ఖమ్మం స్టేషన్‌లో తీవ్రమైన రద్దీ కారణంగా మూడవ ప్లాట్ ఫారంను ఏర్పాటు చేస్తున్నందున లెవెల్ క్రాసింగ్ ను తొలగించడం వల్ల ప్రజలకు తలెత్తున్న ఇబ్బందులను తొలగించడానికి అండర్ బ్రిడ్జిని నిర్మించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్న.

అధ్యక్ష మహోత్సవానికి

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద (ABSS)

మేడ్చల్,మల్కాజ్ గిరి స్టేషన్ల పునరాభివృద్ధి నెమ్మదిగా సాగుతోంది. కరోనా మహమ్మారి సమయంలో రద్దయిన అనేక రైళ్లు ఇప్పటికీ పునరుద్ధరించబడలేదు

కాజీపేట-విజయవాడ,

మణుగూరు-కాజీపేట ప్యాసింజర్.

కొల్హాపూర్-మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి నడిపించాలని విజ్ఞప్తి చేస్తున్న.

సిర్పూర్ కాగజ్ నగర్ నుండి హైదరాబాద్‌కు కొత్తగా రైలును ప్రారంభించాలని,

కరీంనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను నిజామాబాద్ వరకు పొడిగించాలని, మంచిర్యాల నుండి తిరుపతికి కొత్తగా రైలును ప్రారంభించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు అందుతున్నాయి అధ్యక్ష అలాగే, మహబూబాబాద్, డోర్నకల్,మందమర్రి, బీబీనగర్ శంకర్ పల్లి స్టేషన్స్ లలో రైళ్లను ఆపాలని ప్రయాణీకుల నుంచి డిమాండ్ ఉంది. అనేక స్టేషన్లలో ప్రయాణీకులకు సరిపోను మరుగుదొడ్లు, తాగునీరు విశ్రాంతి గదులు లేని విషయాన్ని తమరి దృష్టికి తెస్తున్న.ఉదాహరణకు జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలోని భద్రాచలం రోడ్, ఖమ్మం, వరంగల్ స్టేషన్లలో విశ్రాంతి గదులు,తాగునీరు, మరుగుదొడ్లు,వేచి ఉండే ప్రదేశాల పునరుద్ధరణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి.ఈ పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలని కోరుతున్న ఛైర్మన్ సార్ ఆయుష్మాన్ భారత్ యోజన కింద పేర్లు నమోదుచేసుకున్నప్పటికీ, సెంట్రల్ హాస్పిటల్ లాలాగూడ, విజయవాడ ఆసుపత్రులు ఈ పథకం కింద అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలందించే విధంగా రైల్వే బోర్డుకు తగు ఆదేశాలివ్వాలని మీ ద్వారా కోరుతున్న. రాష్ట్ర ప్రభుత్వాలతో మెరుగైన సమన్వయం ద్వారా మీ దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వానికి, రైల్వే మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేస్తున్న.

ధన్యవాదాలు అధ్యక్ష

జై తెలంగాణ,జై హింద్

## శివనాగేంద్ర నగర్‌గా 60ఫీట్ల రహదారి

**తాత్కాలిక కమిటి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం**

**ముఖ్య అతిథిగా 33వ డివిజన్ కార్పొరేటర్ భర్త ముష్కమళ్ళ సుధాకర్**



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 16 : వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని 33వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన 60ఫీట్ల రహదారికి తాత్కాలిక కమిటి ఆధ్వర్యంలో శివనాగేంద్ర నగర్ గా పేరు ను నిర్ణయిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆకుతోట ల్యాండ్ సర్వే కన్సల్టెన్సీ అధినేత ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశనీకి స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ నాయకులు ముష్కమళ్ళ సుధాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కమిటీ సభ్యులు స్థానిక సమస్యలు అయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అయన మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఫిబ్రవరి 9న మొదటి మీటింగ్ నిర్వహించి వెంటనే కాలనీ ఏర్పాటు చేయడం అభినంద నీయమని నాగమయ్య టెంపుల్ దగ్గర స్పీడ్ బ్రేకర్స్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం విషయాన్ని మంత్రి కొండా సురేఖ మురలీధర్ రావుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని అన్నారు. కాళీ స్థలాల్లో రాత్రుళ్ళు మద్యం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు, ఇసుక లారీల నిండి ఉసిక రోడ్డు మీద వదిలేయకుండ సంబంధిత అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. కాళీ స్థలాలు క్లీన్ చేసేలా చర్యలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి కిరాయికి ఉండేవాళ్ళకు స్వంత ఇంటివాళ్లు అడ్రస్ ప్రూఫ్ తీసుకునేలా రాత్రివేలల్లో పెట్రోలింగ్ జరిగేలా చూస్తానని అన్నారు. రోడ్డు చివర లక్ష్మి నగర్ లే అవుట్ లో ఉన్న పార్క్ స్థలంలో అభివృద్ధిలోకి తీసుకురావడానికి కమిటీ తీసుకున్న నిర్ణయాలను అమలు అయ్యేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాలు కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభం

వాయిస్ టుడే తొర్రూరు మార్చి 17 : తొర్రూరు పట్టణ కేంద్రంలోని రామకృష్ణ థియేటర్ సన్నూరు డొంక రోడ్డులోని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా సోమవారం భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 19వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ చెరుకూరి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొర్రూరు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, తొర్రూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పసి గుడ్డునూ ప్రపంచాన్ని చూడనివ్వని క్రూరమృగాలు!

**భూమ్మీదకడుగు పెట్టగానే**
**ఆయువు తీస్తున్న రాక్షసులు..**

**అప్పుడే పుట్టిన పసిగుడ్డు నీ చెత్తకుప్పలో**
**తగులబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు...**



సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): కొంతమంది మనుషుల్లో మానవత్వం కనుమరుగై రాక్షసుల్లా ప్రవర్తిస్తున్న సంఘటనలు.. అత్యాధునిక నైపుణ్యాలతో భూమిపై నుంచి గ్రహాంతరానికి వెళ్తున్న ఈ రోజుల్లో నూ మనుషులు ఇంకా క్రూరులుగా మారుతున్నారా అంటే అవుననే చెప్పుకోవచ్చు పాశ్చాత్య దేశాల నాగరికతను అంది పుచ్చుకొని విచ్చల విడితనాన్ని అంట గట్టుకుంటున్న కొంతమంది, వారు చేసే పనులవల్ల మనవత్వాన్ని మంటకలుపుతూ సభ్య సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అసలు ఎక్కడికి వెళ్తుంది ఈ సమాజం ఒక ప్రాణం అంటే లెక్క లేకుండా పసిగుడ్డు ప్రాణాల్ని చిదిమేస్తున్న సంఘటనలు... ప్రాణాలతోనే తగలబెడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి... భావోద్వేగాలని అదుపులో పెట్టుకోక..... క్షణికావేశానికి లోనై శారీరక సంబంధాలు, అక్రమ సంబంధాలు పెట్టుకొని నవ మాసాలు మోసి, పసి గుడ్డును భూమ్మీద కి అడుగుపెట్టి పెట్టగానే శ్వాశ ను కూడా పిల్చుకోనివ్వ కుండానే ప్రాణాల్ని చిదిమేస్తున్న సంఘటనలు, కొందరిమో పొట్టలో నే మొదట్లోనే చదిమేసే రకం అయితే, మరికొందరేమో పురిట్లోనే చదిమేసే రకం, ఇంకొందరేమో ఎదిగిన తర్వాత పిల్లల్ని చంపి వారు చస్తున్న రకం, కొందరు పిల్లల్ని కని చెత్తతకుప్పలో వదిలేస్తున్న రకం, చెత్తకుప్పల్లో పడేసి తగలబెట్టేస్తున్న రకాలు తయారవుతున్నాయి తస్మాత్ జాగ్రత్త..

ఏ ఆధారమూ లేకుండా రోడ్లపై భిక్షాటన చేస్తూ ఫుట్పాత్లను ఆశ్రయిస్తూ జీవనం గడుపుతున్న వారు కూడా ఈ స్థాయికి దిగజారలేదేమో.... కొద్దో గొప్పో మానవత్వం మిగిలి వున్నవారు పిల్లల్ని పెంచి పోషించలేని నిస్సహాయులు రోడ్డుపై వదలడమో లేక అనాధ శరణాలయాలకు అప్పజెప్పడమో చేస్తున్నారు.. పిల్లల్ని కని రోడ్డు పాలు చేయకుండా, పిల్లల్ని కనలేని వారికి అప్పజెప్పడమో, అనాధ శరణాలయాలకు ఇవ్వడం చేసి ఒక చిట్టి అమాయకపు పసి ప్రాణాన్ని నిలిపే బాధ్యతగా..సభ్య సమాజమా ఒకసారి ఆలోచిద్దాం మనకెక్కడిదీ హక్కు...ఒకరిని చంపే హక్కు.. ఒక్కసారి ఆలోచించండి.

**ఇంద్ర పార్క్ ఎన్టీఆర్ స్టేడియంలో అప్పుడే పుట్టిన ఆడ శిశువు సజీవ దహనం.....**

**స్థానికంగా కలకలం.....**

అప్పుడే పుట్టిన ఆడ శిశువు ను మంటల్లో కాల్చి సజీవ దహనం చేసిన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది దోమలగూడ ఏసిపి రాఘవేంద్ర, సీఐ శ్రీనివాస్ రెడ్డి లు తెలిపిన వివరాల ప్రకారం ఇందిరా పార్క్ ఎన్టీఆర్ స్టేడియం లో చెత్త తరలించే వాహనాల పక్కన అప్పుడే పుట్టిన ఆడ శిశువుకు గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారనీ, మంటల్లో కాళీ శిశువు మృతి చెందిందనీ తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం ను రంగంలోకి దింపి శిశువు తల్లి తండ్రులు ఎవరో, ఈ ఘటనకు పాల్పడిన దుండగులకై గాలింపు చర్యలు చేపట్టి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన దుండగులు ఎవరో పూర్తి విచారణ అనంతరం తేలుతుందనీ చెప్పారు.




## అక్రమ కట్టడాలు కూల్చివేత

జూబ్లీహిల్స్ 17 మార్చ్ (వాయిస్ టుడే ) : రహమత్ నగర్ చౌరస్తా లో రోడ్డు ఆక్రమణ వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గత కొంతకొంత కాలంగా జిహెచ్ఎంసి , ఇతర అధికారులకు కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి మెమొరాండం ఇవ్వడం జరిగింది... చౌరస్తాలో ఉన్న మద్యం దుకాణం వలన సామాన్య ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో నేడు పట్టణ ప్రణాళిక అధికారులు, పోలీస్ బందోబస్తు నడుమ ఆక్రమణలు తొలగించడం జరిగింది. ప్రజలకు రాక పోకలకు ఇబ్బందులుగా మారిన దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించాలని కార్పొరేటర్ కోరారు. రహమత్ నగర్ డివిజన్ ను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. రోడ్ విస్తరణ వలన రహమత్ నగర్ ప్రాంతం ఉండే బస్తిలను కాలనీలుగా మార్చుకోవాలంటే మొదట రోడ్స్ బాగుండాలని ఉద్దేశంతో ఆక్రమణలను తొలగించడం జరిగింది.. మరియు రోడ్లపై అడ్డంగా ఉన్న దుకాణాలను టీ కోట్లను..తోపుడు బండ్లను తొలిగించారు టౌన్ ప్లానింగ్ ప్రసిద... ఈ కార్ర్యమంలో పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి ఫసిదా, సెక్షన్ ఆఫీసర్ నరేష్ బృందం తో పాటు మధుర నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , సిబ్బందితోపాటు, ఎస్సార్ నగర్ ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



## భరత్ చంద్ర చారి ఇంటికి వెళ్లి 5000 రూపాయలు సాయం చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- నారాయణపూర్ మండలంలోని కంకణాల గూడెం ( షెరిగూడం ) భరత్ చంద్ర చారి ఇంటిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమ వారం రాత్రి సందర్శించారు. భరత్ చంద్ర చారి ఇంటికి వెళ్లిన యాదాద్రి భువనగిరి కలెక్టర్ ఎలా చదువుతున్నావు అంటూ విద్యార్థితో మాట్లాడినారు. మార్చ్ నెల 5000/-రూపాయలు సోమవారంరోజు ఇవ్వటం జరిగింది. భరత్ జీవితంలో స్థిరపడేవరకు సహకారం అందిస్తానని తెలిపారు.ఇంటి పోషణ కోసం స్వయంగా సరుకులు తీసుకుని వచ్చిన జిల్లా కలెక్టర్ పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిది.పదవ తరగతిలో కష్టపడి చదివి పాస్ అయితే జీవితంలో విజయానికి తొలి మెట్టు అవుతుంది.కష్టపడి చదివి తల్లితండ్రులకు , గురువులకు, జిల్లా కి మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో చదవాలని, అధైర్య పడవద్దని , ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ సందర్భంగా భరత్ చంద్ర తల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



## ఓయూలో ఎస్సీ ఎస్టీ వర్గాల సమస్యలు పరిష్కారాల పై విస్తృత స్థాయి సమావేశం

**ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించేలా చూడాలి**

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**

సికింద్రాబాద్, మార్చి17 (వాయిస్ టుడే ప్రతినిది): ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అవసరమైన ఉపకారవేతనాలు అందించేలా యూజీసీ, ఇతర ఏజెన్సీలతో సంప్రదింపులు జరపాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఓయూ అధికారులను సూచించారు. ఓయూలో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై సోమవారం విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈ%-% క్లాస్ రూంలో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి బక్కి వెంకటయ్య తో పాటు కమీషన్ సభ్యులు.. రాంబాబు నాయక్, కొనకంటి లక్ష్మీనారాయణ, రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ సహా డిప్యూటీ డైరెక్టర్ చరణ్ దాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అవసరమైన ఉపకారవేతనాలు అందించేలా యూజీసీ, ఇతర ఏజెన్సీలతో సంప్రదింపులు జరపాలని ఓయూ వీసీ కి సూచించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఓయూ వైస్ చాన్సర్ ప్రొఫెసర్ కుమార్ ఓయూపై సమగ్ర సమాచారంతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్ కు వివరించారు. ఓయూలో అమలు చేస్తున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్స్, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన వివరాలు సహా బడ్జెట్, గుర్తింపు వివరాలు, వివిధ రంగాల్లో ఓయూ పురోగతి పై వివరించారు. ప్రభుత్వ అనుమతి రాగానే బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని ఓ ప్రశ్నకు వీసీ సమాధానం చెప్పారు. పదోన్నతులు సహా అన్ని రకాల రిక్రూట్ మెంట్లలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదేనని ప్రొఫెసర్ కుమార్ హామీ ఇచ్చారు. పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు పలు సమస్యలతో పాటు సూచనలు సలహాలు కమిషన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ వైస్చాన్సర్ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్ , వివిధ కళాశాలలు, విభాగాల ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 18 మార్చి 2025



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 17: ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండలంలోని నాంచారి మడూర్ నవోదయ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళన అత్యంత వైభవంగా నిర్వహించారు 2000 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు హాజరయ్యారు కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. స్కూల్ పూర్వ విద్యార్థులు ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరమని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉంటారని ఆశిస్తున్నాను అని పాఠశాల ఉపాధ్యాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## డిజిటల్ లైబ్రరీ ఆధునికరణకు రూ.15 లక్షల నిధులు మంజూరు

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెల్పిన కార్యవర్గ సభ్యులు

కరీంనగర్, మార్చి17 (వాయిస్ టుడే): కరీంనగర్ బార్ అసోసియేషన్ డిజిటల్ లైబ్రరీ ఆధునికరణకు,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పి వి రాజ్ కుమార్,బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ ఆధునికరంలో భాగంగా కంప్యూటర్లు తదితర కొనుగోలు నిమిత్తం ఎంపీ నిధులను నుండి బండి సంజయ్ 15 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ కి బార్ అసోసియేషన్ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్,జాయింట్ సెక్రెటరీ భీమా సాహెబ్, కోశాధికారి రామగిరి శ్రీనివాస్,లైబ్రరీ సెక్రటరీ కటకం రాజేందర్, మడిపెల్లి రవి, డి.రేణుక, సుంకే దేవకిషన్,మాతంగి రవీందర్,బెజ్జంకి శ్రీకాంత్, కొండ లక్ష్మణ్ పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

తిమ్మాపూర్, మార్చి17 (వాయిస్ టుడే): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచడం సహేతుకమని,ఈ బిల్లుకు చట్టబద్ధతతో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.బీసీల రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని వారు కొనియాడారు.అలాగే ఇందుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ,గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మామిడి అనిల్ కుమార్, పోతుగంటి శ్రీనివాస్, అలువాల కోటి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, పులి కృష్ణ , అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ఆకుల సత్యం పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి

### తహసీల్దార్ ను కోరిన జేఏసి సభ్యులు



తిమ్మాపూర్, మార్చి17 (వాయిస్ టుడే): ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉంటున్న ఆశా వర్కర్స్ కు సంబందించిన డిమాండ్ లు నెరవేర్చాలని చేస్తున్న పోరాటం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్ ను జేఏసి సభ్యులు కోరారు. మండలంలోని ఆశా వర్కర్స్ కు సంబందించిన పలు డిమాండ్ ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందర చేసిన నిరసన దీక్షకు తిమ్మాపూర్ రాజకీయ జేఏసి మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విదంగా ఆశా వర్కర్స్ కు అన్యాయం చేయకుండా చూడాలని జేఏసి సభ్యులు డిమాండ్ చేశారు.శ్రమకు దగ్గ ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్స్ డిమాండ్ ల సాధన కోసం ఈనెల 19 న కరీంనగర్ లో జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని మద్దతు ఇవ్వాలని ఆశా వర్కర్స్ కోరారు.జేఏసి సభ్యులు మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, అంబాల సతీష్ మద్దతు ప్రకటించారు.

# సీఎంఆర్ఎఫ్‌లో 6 కోట్ల అవినీతి పచ్చి అబద్ధం

**నిజాలు నిగ్గు తేలుద్దాం**

**బహిరంగం చర్చకు సిద్ధం**

**ఎమ్మెల్యేపై రసమయి వాఖ్యలు ఆక్షేపణీయం**



తిమ్మాపూర్, మార్చి17 (వాయిస్ టుడే): మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలోని మీటింగ్ హాల్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రసమయి వ్యాఖ్యలు, ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు.మానకొండూర్ నియోజకవర్గానికి సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో రూ. 6.70 కోట్ల మేరకు అవినీతి జరిగిందని రసమయి చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఖండించారు.ఈ విషయంలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని,ఆధారాలతో వచ్చి ఆరోపణలను నిరూపించమని ఆయన సవాల్ విసిరారు.రేపటిలోగా బహిరంగ చర్చకు ఎక్కడికి వస్తావో చెప్పాలని ఆయన రసమయిని డిమాండ్ చేశారు.ఇల్లంతకుంటలో ఒకరి పేరుతో వచ్చిన చెక్కును అదే పేరుగల వేరొక వ్యక్తి ఖాతాలో జమ అయిన విషయం వాస్తవమేనని,ఈ ఒక్క సంఘటనను దృష్టిలో పెట్టుకొని చెక్కుల పంపిణీలో భారీగా అక్రమాలు జరిగినట్టు ఆరోపించడం సరికాదన్నారు.విషయం తెలియగానే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధ్యులపై చర్య తీసుకొని లబ్ధిదారునికి న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 15వ తేదీన ఇల్లంతకుంట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని,ఈ మేరకు పోలీసులు కేసు కూడా నమోదు చేసినట్టు చెప్పారు. సీఎంఆర్ఎఫ్ కింద భూపాలపల్లిలోని సురక్ష హాస్పిటల్, జమ్మికుంటలోని సురక్షా హాస్పిటల్, హైదరాబాద్ లోని అంకిత్ హాస్పిటల్ నుంచి ఎక్కువ అర్జీలు పెట్టి సొమ్ము చేసుకున్నారని రసమయి చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. అంకిత్ హాస్పిటలకు సంబంధించి 12 మంది లబ్ధిదారులు మాత్రమే క్యాంపు కార్యాలయంలో ఫైళ్లు సమర్పించగా, భూపాలపల్లి,జమ్మికుంట ఆస్పత్రులకు సంబంధించి ఎవరు కూడా క్యాంపు కార్యాలయంలో ఫైల్ సమర్పించలేదన్నారు. అవాస్తవాలను వ్యాప్తి చేయడం తగదని ఆయన పేర్కొన్నారు.ఎల్.ఓ.సీల విషయంలోనూ రసమయి బాలకిషన్ కనీస అవగాహన లేకుండాబాధ్యతారాహిత్యంగా తప్పుడు ఆరోపణలు చేశారని తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి విమర్శించారు.కేవలం నిమ్స్ లో చికిత్స పొందిన వారికి మాత్రమే ఎల్వోసీలు జారీ చేస్తారని,ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి ఎల్వోసీలు ఇవ్వరని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయం తెలిసి కూడా ఎల్వోసీల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రసమయి అసత్యపు ఆరోపణలు చేశారని ఆయన విమర్శించారు.ఎల్వోసీల మంజూరులో అవినీతికి తావు లేదని, పేషెంట్ వైద్య ఖర్చులు ముందుగా ఇచ్చిన ఎస్టిమేట్ ప్రకారం నిమ్స్ ఆస్పత్రికి ప్రభుత్వమే నేరుగా చెల్లింపులు చేస్తుందని, ఇందులో చేతులు మారే అవకాశం లేదన్నారు. అలాంటప్పుడు అవినీతి ఆస్కారం లేదని,ఈ విషయంలో రసమయి ఆరోపణలు పూర్తిగా అవాస్తమని రమణారెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్లు పెట్టే పార్టీ నాయకులను రసమయి బాలకిషన్ కుక్కలతో పోల్చడాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి ఆగ్రహం వ్యక్తం చేశారు.తన వెంట ఉంటున్న బీఆర్ఎస్ నాయకులు కూడా కుక్కలేనా అని ఆయన రసమయిని సూటిగా ప్రశ్నించారు.ఎంతో మంది జీవితాలతో చెలగాటమాడిన రసమయి దళిత ప్రజాప్రతినిధినంటూ చెప్పుకోవడం సిగ్గు చేటని, ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్ల కాలంలో నియోజకవర్గం ఒక్క దళితుడినైనా ఉద్ధరించావా అని ప్రశ్నించారు. సొసైటీ చైర్మన్ కొనసాగుతున్నప్పుడు దళితుడైన తనను చైర్మన్ పదవి నుంచి తొలగించిందని నిజం కాదా అని ఆయన రసమయిని నిలదీశారు. రాజకీయ అవసరాల కోసం అంబేద్కర్ సంఘాలను రసమయి చీల్చారని కోటి ఆరోపించారు.బీఆర్ఎస్ పాలనలో కమీషన్లకు తెరలేపిందని రసమయి బాలకిషనేనని, దళిత బంధు పథకంలో లక్ష నుంచి 2 లక్షల వరకు కమీషన్లు పుచ్చుకున్నారని ఆయన ఆరోపించారు.రసమయి బాలకిషన్ కి కాలవలపై కనీస అవగాహన లేదని, పెద్ద లింగాపూర్ కాలువ వ్యవహారంతో ఈ విషయం తేటతెల్లమైందని ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ ఊట్కూరివెంకటరమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్ల కాలంలో ఎందుకు కాలువ విషయం పట్టించుకోలేదని, సేకరించిన భూములకు పరిహారం ఎందుకు ఇప్పించలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.పెద్ద లింగాపూర్ కాలువకు సంబంధించి టోకెన్ ఉందని చెబుతున్న రసమయి ఆ టోకెన్ నెంబరు,ఎప్పుడిచ్చారో చెబితే ఆ నిధులు మంజూరుకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృషి చేస్తారని చెప్పారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి కరీంనగర్ విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావడంపై వ్యంగ్య విమర్శలు చేయడం రసమయికి తగదన్నారు.ఈ సందర్భంగా సీఎంతో చర్చించిన అంశాలు గురించి ఎన్నికల కోడ్ దృష్ట్యా వెల్లడించరనే కనీస పరిజ్ఞానం లేకపోవడం శోచనీయమన్నారు. కవ్వంపల్లి అభ్యర్థన మేరకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు సీఎం 200 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా చెప్పదల్చుకున్న అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.ఈసమావేశంలో పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,గోపు మల్లారెడ్డి, బి.రాఘవ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పోలు రాము,చింతల లక్ష్మారెడ్డి,చిరంజీవి, దుర్గాప్రసాద్,తిరుమల్ రెడ్డి, అలువాల కుమార్,భాస్కర్ రెడ్డి,ఆకుల సత్యం, పోతుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గవర్నర్‌ను కలిసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

### టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

కరీంనగర్,మార్చి17 (వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం (తపస్)రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ తో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా మర్యాద పూర్వకంగా గవర్నర్ ను కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ కు విద్యారంగ, టీచర్ల సమస్యలు విన్నవించారు.రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు పెంచేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని, టీచర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు.రెండు రోజుల్లో సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కోఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని,మెరుగైన ఫిట్ మెంట్ తో పీఆర్సీ,కేజీబీవీ, యూఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్,పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు,బిల్లులను ప్రభుత్వం వెంటనే క్లియర్ చేసేలా ఆదేశించాలని కోరారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు,హెల్త్ కార్డులు,పదోన్నతులు అందేలా చూడాలని విన్నవించారు.వర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగేలా చూడాలని,జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేలా సర్కారును ఆదేశించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు.

## మానవత్వం చాటుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**క్షతగాత్రులను తన సొంత వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**మొలంగూర్ క్రాస్ వద్ద ప్రమాదం**

**ఎదురెదురుగా ఢీకొన్న రెండు మోటర్ బైక్ లు**



హుజురాబాద్ మార్చ్ 17 (వాయిస్ టుడే): మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి చలించిపోయాడు.. కరీంనగర్ నుండి వర్ధన్నపేట వెళ్తున్న నరేందర్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్య ను, డానియల్ ను తన సొంత వాహనంలో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు.. కొమురయ్య నడుపుతున్న మోటార్ సైకిల్ ను పెద్దపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న డానియాల్ అనే వ్యక్తి రాయల్ ఇన్ ఫీల్డ్ వాహనంతో బలంగా ఢీకొట్టాడు. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం మొలంగురు గ్రామానికి చెందిన దండు కొమురయ్య 55. మొలంగూరు నుండి హుజురాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో మొలంగూర్ పెట్రోల్ బంకు ఎదురుగా రాజీవ్ రహదారి పైన పెద్దపల్లి నుండి వరంగల్ వెళు తున్నటువంటి రాయల్ ఎన్ఫీల్డ్ డేనియల్ దండు కొమురయ్య బైకును వెనుక నుండి ఢీకొనడంతో దండు కొమురయ్య తలకు మరియు కుడి కాలుకు దెబ్బ తగలడంతో ఒక్కసారిగా కింద పడడంతో కరీంనగర్ నుండి వర్ధన్నపేటకు వెళ్తున్న నరేందర్ రెడ్డి , క్షతగాత్రులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ స్థలం విషయంలో న్యాయం చేయండి

### చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర



తిమ్మాపూర్, మార్చి17 (వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన స్థలం విషయంలో తగిన న్యాయం చేయాలని కోరుతూ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్రలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.14 సంవత్సరాల క్రితం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం జరిగిందని,దేవాలయానికి అనుబంధంగా శ్రీ రామ సాయి దేవాలయం, శ్రీ ఆదిత్యాది నవగ్రహాధిపతుల మండపం,శ్రీ శివాలయం,శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవ మండప నిర్మాణాలన్నీ దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టడం జరిగిందని వివరించారు. దేవాలయ భవిష్యత్తు అవసరాల కోసం అవసరమైన భూమిని కేటాయించాలని గతంలో జిల్లా మంత్రులకు, మానకొండూరు శాసన సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సంబంధిత అధికారులకు విన్నవించి, వినతి పత్రాలు అందించిన క్రమంలో ప్రజా ప్రతినిధుల, అధికారుల ఆదేశానుసారం 2015 సంవత్సరంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి అలుగునూరు గ్రామ పంచాయతీ నుండి అధికారిక నిర్మాణ అనుమతి పత్రాలు కలిగి, దేవాలయానికి ఇంటి నంబరును పొంది, దేవాలయసముదాయంలోని అన్ని నిర్మాణాలకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ ను చట్టబద్ధంగా కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అలుగునూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం కోసం దేవాలయానికి సంబంధించిన కొంత భూమిలో పునాది వేసి , కాంపౌండ్ నిర్మాణం చేయడానికి మార్కింగ్ చేశారని,దేవాలయ గుడినిఅనుకునిచేపట్టాలనుకుంటున్న ప్రహరీ గోడ నిర్మాణం వల్ల దేవాలయానికి అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా దేవాలయ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం గుడి చుట్టూ వాహనాలు తిరగడానికి, భక్తులు ప్రదక్షిణ చేయడానికి, ప్రతి ఏటా నాలుగు సార్లు జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాలకు,పూజారి అవసర నిమిత్తం అవసరమైన స్థలం మొత్తం గుడి వెనుక భాగంలో ఉందని,దేవాలయానికి అవసరమైన మేరకు ప్లాను ప్రకారమే స్థలాన్ని దేవాలయం కలిగి ఉందని తెలిపారు.దేవాలయానికి ఉన్న ప్లాన్ ప్రకారం స్థలాన్ని విడిచిపెట్టి,విద్యుత్ సబ్ స్టేషన్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజావాణిలో అధికారులను కోరారు.అనంతరం దేవాలయ స్థల సమస్య పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, టీఎస్ ఎన్పీడీసీఎల్,ఎస్.ఈ అలుగునూర్ సబ్ స్టేషన్ ఏ.ఈ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.





# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

## - జనసంద్రంగా మారిన ఆలయ ప్రాగాణం



వేములవాడ, మర్చి, (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధ గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం అంగరంగా వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వరుడు శ్రీ రాజరాజేశ్వర స్వామి, వధువు పార్వతి దేవి అమ్మవారిని మేళా తాళలలో చైర్మన్ చాంబర్ ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణ వేదిక వద్ద వరకు ఎదుర్కొన్నారు. వరుని తరుపున ఆలయ ఈఓ వధువు తరుపున అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామన్నారు. కన్యాదాతలుగా ఈశ్వర గారి సురేష్ నాగలక్ష్మి దంపతులు వ్యవహరించారు. అంతకుముందు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేష్ శర్మ అధ్వర్యంలో అభిజిత్ లగ్న మూహూర్తమున ఉదయం 10 .55 నిమిషాల నుండి 12.05 నిమిషాల వరకు వేద మంత్రోచ్చారలతో శ్రీ స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిపించారు. మరో వైపు శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకోని శివుడిని పెళ్లాడినట్లు స్మరించుకున్నారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణ మహొత్సవం కు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరుపున ఆలయ ఈవో వినోద్ , మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అధికారులు మున్సిపల్ ఆఫీస్ నుండి మేళా తాళల మధ్య ఆలయంకు చేరుకుని స్వామి వారల కళ్యాణంకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాది గా భక్తులు శివపార్వుతులు తరలివచ్చారు. దీంతో రాజన్న ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయింది. 2 గంటల పాటు జరిగిన కళ్యాణాన్ని భక్తులు అసక్తిగా తిలకించారు. ప్రధానంగా కళ్యాణం జరిగేటప్పుడు శివ పార్వతులు చేతి లో త్రిశూలను కదలిస్తూ, ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుని తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.

## నేను చెప్పినా పనులు కావట్లేదు: కేవీఆర్



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 17 : నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను చెప్పిన పనులు కూడా కావట్లేదని.. ఇలా జరిగితే ఎమ్మెల్యేగా తన స్థానం ఎందుకని వెంకట రమణా రెడ్డి ప్రశ్నించారు. సోమవారం అసెంబ్లీ బడ్జెట్? సమావేశాల్లో భాగంగా మాట్లాడారు. నియోజకవర్గంలో ఓడిపోయి పారిపోయిన వారు చెప్పిన వాటికి మాత్రం నిధులు మంజూరు చేస్తారా? అని ప్రశ్నించారు. జిల్లాలో ఇన్?ఛార్జి మంత్రుల ఆధిపత్యం ఎంతవరకు ఉంటుందో చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో ఇబ్బందులకు గురయ్యామని.. ప్రస్తుతం కూడా అదే తీరును అవలంభించడం సమంజసం కాదన్నారు.

**పోలీస్ ప్రొటెక్షన్ అడగట్లేదు..**

ఇన్ఛార్జి మంత్రి ఓడిపోయిన వారికి ప్రాధాన్యత ఇస్తే గెలిచిన ఎమ్మెల్యేలు ఏం చేయాలని ప్రశ్నించారు. తానేమీ పోలీస్ ప్రొటెక్షన్ అడగడం లేదని, అధికారులు వచ్చి తన ఎదురుగా నిలబడాలని కోరుకోవడం లేదన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో 84 ప్రశ్నలను అడిగితే ఎనిమిది ప్రశ్నలకు మాత్రమే సమధానమిచ్చారని, సమాచార హక్కు చట్టం ద్వారా 86 ప్రశ్నలను అడిగితే ఒక్కో అధికారి ఒక్కో విధంగా సమాధానం చెప్పారన్నారు. అధికారులే సంబంధిత పనులపై నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.



## పదవ తరగతి విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోకండి

**విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్**

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 17: విద్యార్థులు పరీక్షలు అంటే చాలా భయాందోళనకు ఇబ్బందులకు గురి అవుతారని అలాకాకుండా మనోధైర్యంతో ఉండి పరీక్షలకు హాజరు కావాలని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ విద్యార్థి సంఘం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ పేర్కొన్నారు కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్ష వెళ టెన్షన్ పడొద్దని జీవితంలో పదో తరగతి పరీక్షలు కీలకమే కానీ, అవే జీవితం కాదు అని ఏడాది పాటు నిద్రపోకుండా చదివిన చదువు మీ కష్టాన్ని ప్రతిబింబించేలా ప్రతి ప్రశ్నకు నైపుణ్యంతో జవాబు రాయలని కేంద్రానికి ముందుగానే వెళ్లి మనసుని ప్రశాంతంగా ఉంచుకొని పరీక్షలు బాగా రాయండి అని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.




## పెండింగ్ బిల్లులు, డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం**

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 17: కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న సుమారు 8 వేల కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో ఏనాడు లేని విధంగా పెండింగులో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని కోరారు. పేరివిజన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును వెంటనే బహిర్గతపరిచి రెండవ పిఆర్సిని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన మంత్రుల ఉప కమిటీ మూడు నెలల కాలంలో కనీసం ఒక్కసారైనా సమీక్ష చేయకపోవడం ,ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో సమావేశమై కనీసం చర్చించకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగులకు రావలసిన న్యాయపరమైన హక్కులను ప్రయోజనాలను ప్రభుత్వాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికలకు ముందు తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన సిపిఎస్ విధానం రద్దు ఉద్యోగులకు నగదు రహిత వైద్యం డీఎల విడుదల పిఆర్సి అమలు పెండింగ్ బిల్లుల విడుదల తదితర హామీలను హామీలను నెరవేర్చడంలో తాత్సారం చేయడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు.ప్రజలలో ఉద్యోగులు కూడా భాగమేనని,ఉద్యోగులకు ఇవ్వాల్సిన కనీస ప్రయోజనాలను సమకూర్చకుండా ముఖ్యమంత్రి చట్టసభలలో మాట్లాడుతున్న విషయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడితే చివరికి నెలనెలా వచ్చే జీతం కూడా పొందలేరని ఉద్యోగులను పరోక్షంగా బెదిరించడం సరైన విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు వాసు. జిల్లా ఉపాధ్యక్షులు నళిని దేవి, ఉపాధ్యక్షులు నాగభూషణం. విజయశ్రీ, లక్ష్మి, శ్రీవాణి ,కృష్ణమూర్తి, రాజశేఖర్, కృష్ణ, హరీష్ పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని సన్మానించిన మీలా మహదేవ్

సూర్యాపేట, మార్చి 17(వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని అతిపెద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల వేణారెడ్డిని సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ తో పాటు సుధా బ్యాంక్ డైరెక్టర్ కక్కిరేని చంద్రశేఖర్ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ఉన్నారు.

## ఈ నెల 30 నుండి ఏప్రిల్ 7 వరకు శ్రీరామనవమి వేడుకలు

**శ్రీ వేదాంత భజన మందిరంలో వేడుకల ప్రారంభ సూచికంగా పసుపు కొట్టిన మహిళా భక్తులు**



సూర్యాపేట ,మార్చి 17(వాయిస్ టుడే ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని సీతారామ చంద్ర స్వామి వారి సన్నిధిలో ఈ నెల 30 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకు 73 వ శ్రీ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ వేదాంత భజన మందిరం కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర రావు తెలిపారు.సీతారామ కళ్యాణ వసంత నవరాత్రోత్సవాల ప్రారంభ సూచకంగా సోమవారం మందిరంలో మహిళా భక్తులచే పసుపు కొట్టే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకలకు ముందు భక్తులు తెచ్చిన పసుపు కొమ్ములను స్వామి వారి సన్నిధిలో కొట్టి, అట్టి పసుపును శ్రీరామ నవమి వేడుకల్లో ఉపయోగించనున్నట్లు తెలిపారు.అంతకు ముందు సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సామూహిక కంకణ ధారణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు వాయణాలు అందజేశారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మందిర ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి సుధారాణి, గండూరి రాధిక, సోమా సుమన్, షీలా శంకర్, రాజు, కందుల శ్రీను,వరగాని వెంకటేశ్వర్లు, విజయ్, భరత్, దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, సహాయ అర్చకులు రాఘవాచార్యులు, రాచర్ల ప్రేమలత, నకరికంటీ హైమలత, సోమా శోభ,కొత్తూరు స్వాతి, బిందు, నాగలక్ష్మి, పద్మ, నాగరాణి, షీలా రేణుక, తదితరులు పాల్గొన్నారు.



## ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ 17, మార్చి,వాయిస్ టుడే : వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి లోని అన్ని విభాగాలను, రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పేషెంట్లకు వైద్యం అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు.ప్రతీ విభాగాన్ని కలియ తిరిగి వైద్యులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న తీరుని కలెక్టర్ పర్యవేక్షించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. రిజిస్టర్లు, ఔట్ పేషెంట్, ఐపి వార్డు, పిడియాట్రిక్ వార్డు, ల్యాబ్, ఫార్మసీ, ఐసీయూ, డయాలసిస్ విభాగాలను పరిశీలించి, మీ సమస్య ఏమిటి? ఎక్కడి నుండి వచ్చారు? ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన నమూనాలో పేర్కొన్న విధంగా వార్డులు, గదులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలో పర్యవేక్షకులు డా. పెంచలయ్య, వైద్య సిబ్బంది ,అధికారులు తదితరులు ఉన్నారు.



## రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో భక్తులకు అన్నదానం

వేములవాడ, మార్చి 17, (వాయిస్ టుడే): దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం చూసేందుకు వచ్చిన భక్తులకు కళ్యాణం పూర్తయిన తర్వాత ఆలయ పార్కింగ్ స్థలంలో ఉచితంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి. ఆకలి దప్పికలు తీర్చుకున్నారు. కన్నుల పండుగగా శివ కళ్యాణం జరిగిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ తెలిపారు. ఆలయం భక్తులతో సందడిగా మారింది. కళ్యాణాన్ని చూచేందుకు వచ్చిన వేల మంది భక్తజనం కోసం అన్నదానం ఏర్పాటు చేసిన్నట్లు ఈఓ వినోద్ మీడియాకు తెలిపారు.

## వరి క్వింటాల్ సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ వెంటనే రైతుల ఏకౌంట్లో జమ చేయాలి

**తాహశీల్దార్ శిరీషకి మెమోరాడం**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 17: సోమవారం తెలంగాణ రైతు సంఘం సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సంఘం ఆఫీస్ నుండి ర్యాలీగా రైతులు సుజాతనగర్ తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు అనంతరం తాహశీల్దార్ శిరీష కి మెమోరాడం ఇచ్చారు అనంతరం జరిగిన సభలో రైతు సంఘం మండల కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిందని భారతదేశం ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన దేశం అని తెలంగాణ అత్యధిక శాతం రైతులు వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్నారని ఈ తరుణంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన పంటకు సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పి రైతులు ఓట్లతోని గద్దెనెక్కినట్టు ప్రభుత్వం ఈ రోజున రైతుల ఖాతాలో జమ చేయకుండా మీన మేషాలు లెక్కబెడుతుందని అనేక మంది రైతులు ప్రభుత్వ నమ్మి ఓట్లు వేస్తే ఈ రోజున వరి బోనస్ వేయకుండా జాప్యం చేస్తుందని నెలలు తరబడి రైతన్నలు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాల్లో వరి క్వింటాళ్ల 500రూ,, బోనస్ ఖాతాల్లో జమ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియ జిల్లా నాయకులు వీర్ల రమేష్ రైతు సంఘం మండల నాయకులు బాలు వెంకటేశ్వర్లు భూక్యా శంకర్ చప్పిడి వెంకటేశ్వర్లు బచ్చలికూర శ్రీనివాస్ కొంపెల్లి అయిలయ్య మురిపిటి నాగరాజు లింగయ్య శంకర్ భద్రు నవీన్ జగన్ తదితరులు పాల్గొన్నారు.ద

## సిద్దరామేశ్వరాలయంలో అగ్ని గుండాలు, దక్షయజ్ఞం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 17: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీ సిద్దరామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఆలయం పరిసర ప్రాంతంలోని వీరభద్ర స్వామి ఆలయం వద్ద అగ్ని గుండాలు ఏర్పాటు చేశారు. తదుపరి ఆలయంలో దక్షయజ్ఞం చేశారు. ఈ ఆలయం దక్షిణ భారతదేశంలోని శివుడి అరుదైన ఆలయాల్లో ఒకటి. ఇక్కడ కొలువైన సిద్దేశ్వరస్వామి అత్యంత శక్తివంతుడిగా భక్తులు నమ్ముతారు. స్వయంభుగా వెలిసిన స్వామిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఆలయానికి విచ్చేస్తారు. ఆలయానికి సమీపంలో నీటి బావి ఉంది. ఏడాది పొడుగునా నీరు ఉంటుంది.





## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### MRPS ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 17 : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో MRPS ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా MRPS జిల్లా అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ వెంటనే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్ పాస్ చేసి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి, సీనియర్ నాయకులు సాయిలు, జిల్లా నాయకులు నయీమ్ తదితరులు పాల్గొన్నారు.



## కసర్ల శ్రీనివాస్ పరీక్షా ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 17: కామారెడ్డి పట్టణ పరిధిలోని లింగాపూర్ ZPHSలో 10వ తరగతి విద్యార్థులకు సేవాభారతి ఆధ్వర్యంలో సోమవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని అభిలాషించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు కమల, సేవా భారతి ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ.45.16లక్షలు పలికిన పాలేరు సంత

### కైవసం చేసుకొన్న గుత్తేదారు ఉపేందర్ రెడ్డి



పాలేరు,మార్చి 17(వాయిస్ టుడే ) నియోజకవర్గంలోని పాలేరు గ్రామంలో నిర్వహించే వారాంతపు సంతను వేలం పాటలో అత్యధికంగా ?45.16 లక్షలకు పాడి కూసుమంచి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బజ్జురు ఉపేందర్ రెడ్డి దక్కించుకొన్నారు.కూసుమంచి ఎంపీవో రామచంద్రరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వేలంపాటలో 19 మంది ఉదయం 11 గంటల లోపు ఒక్కొక్కరు లక్ష రూ.డిపాజిట్ చెల్లించి పాల్గొన్నారు.కాగా గత ఏడాది ఇదే సంతను రూ.37.60 లక్షలకు ఉపేందర్ రెడ్డి కైవసం చేసుకోగా ,ఈ సారి కూడా అతనే తిరిగి కైవసం చేసుకొన్నట్లు స్పెషల్ ఆఫీసర్,కూసుమంచి ఎంపీఓ రామచందర్ రావు చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్,జుజ్జల్ రావుపేట పంచాయతీ కార్యదర్శి రవి, పంచాయతీ గుమస్తా గురువయ్య తదితరులు పాల్గొన్నారు.



## బూర్గులలో మేకల మందపై కుక్కల దాడి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్

### బాధితుడు కొమ్మగారి రామకృష్ణకి ఆర్థిక సహాయం అందజేత

వాయిస్ టుడే/షాద్ నగర్/మార్చి 17 : షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన కొమ్ముగారి రామకృష్ణ కు చెందిన మేకలను ఈరోజు కుక్కలు దాడి చేసి చంపి వేయడం జరిగింది. ఈ దాడిలో 11 మేకలు చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ గారు సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితుడికి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట స్థానిక నాయకులు హరి గౌడ్, పోచయ్య, సంతోష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, నరసింహా, ఆనంద్, కిరణ్ కుమార్ గౌడ్, సురేందర్ రెడ్డి, గులాబ్ శ్రీను తదితరులు ఉన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి

### కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ సమావేశం డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 18: సింగరేణిలో కాంటాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.

ఈరోజు కొత్తగూడెంలోని సిఐటియు కార్యాలయంలో రాసూరు శంకర్ అధ్యక్షతన సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జజరిగింది. ఈ సమావేశంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల కోసం కాంటాక్ట్ కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా జేఏసీగా ఏర్పడి కృషి చేయాలని నిర్ణయించాయి. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల వైద్య సదుపాయం, ఉద్యోగ భద్రత, తదితర డిమాండ్ల సాధన అసెంబ్లీ సమావేశాల్లోపుగా ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ తెలంగాణ జన సమితి అధ్యక్షులు సహకారంతో సింగరేణి యాజమాన్యాన్ని, ఇందని శాఖ మంత్రి బట్టి విక్రమార్క ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వాటి పరిష్కారం కోసం కృషి చయాలని, పరిష్కారం కానట్లయితే మార్చి 25న ప్రజా భవన్ లో సామూహిక రాయబార కార్యక్రమాన్ని నిర్వహించాలని జేఏసీ నిర్ణయించింది. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు యాకూబ్ సావలి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు క%శీ%దగట్ల సురేందర్,

# ఎస్సి వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

### చట్ట సభలలో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లకు తీర్మానం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట ,మార్చి 17(వాయిస్ టుడే ప్రతినిధి) : సుప్రింకోర్టు తీర్పుననుసరుంచి ఎస్సి వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. చట్టసభలలో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తేల్చిచెప్పారు. ఎస్సిలకు రిజర్వేషన్లు పెంచాలి అన్న డిమాండ్ కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని 2026 లో నిర్వహించనున్న జనాభా లెక్కల ప్రకారం కచ్చితంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక పరిధిలోని తిరుమలగిరి లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పార్టీ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడంతో పాటు జస్టిస్ షమీ మక్తర్ అద్వర్యంలో ఏక సభ్యకమిషన్ వేసినందుకు కృతజ్ఞతగా స్థానిక శాసనసభ్యులు మందుల సామ్యేల్ అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మందుల సామ్యేల్,నల్గొండ లోకసభ సభ్యులు కుందురు రఘువీర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు వేముల వీరేశం,లక్ష్మికాంతరావు,శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ,డి.సి.సి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఉమ్మడి రాష్ట్రంలో ,ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన తీర్మానాలను ఆయన గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. మొదటి బిల్లు విద్యా మరియు ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం కోసం, రెండో బిల్లు స్థానిక సంస్థల్లో బీసీలకు అదే శాతం రిజర్వేషన్ కల్పించేందుకు, మూడో బిల్లు ఎస్సి వర్గీకరణపై దృష్టి సారించిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 15% ఎస్సి రిజర్వేషన్‌లో 59 ఎస్సి ఉపకులాలకు ఉపకోటాలను కేటాయించేలా ఈ బిల్లు రూపొందించబడిందన్నారు. ఈనెల 17న ఎస్సి ఉపవర్గీకరణ బిల్లుపై, 18న బీసీ రిజర్వేషన్‌లు, కుల సర్వే అంశంపై ప్రభుత్వ చర్చలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో ఎస్సి వర్గీకరణకు మద్దతు ఇస్తోందని, విభజనకు ముందే ఈ ప్రతిపాదనను పార్టీ చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. తన నాయకత్వంలో ఎస్సి వర్గీకరణపై అధ్యయనం చేసేందుకు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం, న్యాయమూర్తి షమీమ్ అఖ్తర్ నేతృత్వంలోని ఒక వ్యక్తి కమిషన్‌ను నియమించడం ఇందుకు నిదర్శనమని ఆయన వివరించారు.

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులందరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయ కమిషన్ నివేదిక ప్రకారం ఎస్సి వర్గీకరణను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిని నిజం చేయడానికి మేము దృఢంగా ముందుకు సాగుతున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.

ఎస్సిలకు రిజర్వేషన్ పెంచాలని ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ డిమాండ్ 2026 జనగణన ఆధారంగా పరిష్కరించబడుతుందని ఆయన హామీ ఇచ్చారు.

1931 తర్వాత తెలంగాణలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయి కుల ఆధారిత సామాజిక-ఆర్థిక సర్వే నిర్వహించిందని ఆయన వివరించారు. ఈ సర్వే పారదర్శకంగా, ప్రతి కులాన్ని కవర్ చేస్తూ, 1.03 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు, 76,000 డేటా ఎంట్రీ ఆపరేటర్లతో అమలు చేయబడిందని తెలిపారు. రూ. 160 కోట్ల వ్యయంతో నిర్వహించిన ఈ సర్వే సామాజిక న్యాయ సాధనలో కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. "కొన్ని వర్గాలు దుష్ప్రచారం చేస్తున్నా, ఈ సర్వే శాస్త్రీయంగా, కచ్చితంగా నిర్వహించబడింది. ఇది సామాజిక న్యాయానికి పెద్ద ముందడుగు" అని ఆయన ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎస్సి వర్గీకరణ, కుల సర్వే అమలులో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషించారని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బహిష్కృత వర్గాలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. తుంగతుర్థి తన స్వస్థలమని, ఈ ప్రాంతాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, తుంగతుర్థికి ఎస్ఆర్ఎస్పీ స్టేజ్-2, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా, తుంగతుర్థికి గోదావరి, మూసి నదుల నీటిని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఉత్తమ నాణ్యత గల బియ్యం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : భారత దేశంలో పాలించిన ప్రధాన మంత్రుల కంటే ఈ పది సంవత్సరాల్లో ప్రధాన మంత్రి మోడీ గారు130 లక్షల కోట్ల అప్పులు చేశారు. బీసీ అంశం మాట్లాడమంటే మోడీ అంశం గురించి మాట్లాడటం ఏంటి.ఇంత అప్పు చేసి భారతదేశాన్ని ఎక్కడ తాకట్టు పెట్టాలని చూస్తున్నారని అన్నారు.. మా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా బీసీ కులగణన చేయాలనే సంకల్పన్నీ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. మా రాహుల్ గాంధీగారు ప్రధాన మంత్రి అయితే ప్రతి రాష్ట్రంలో కులగణన జరిగేది. కులగణన వల్ల ప్రతి కుటుంబము యొక్క వివరాలు ఎక్స్ రే లాగా సమాచారం ఉంటుందని కులగణన చెప్పటడం జరిగింది. రేవంత్ రెడ్డి బీసీ ల గురించి ఆలోచించి బీసీ బిల్లు ప్రవేశపెడుతున్న సందర్భంలో బీసీ ల కోసం మాట్లాడకుండా మోడీ గారి గురించి ఎలా మాట్లాడుతారు. గత పది ఏళ్లలో బీసీలను అనగదొక్కారు.ఇప్పుడు బీసీ బిల్లు పై చర్చలో కూడా బీసీల కోసం మద్దతు ఇవ్వకపోవడం ఏంటని అన్నారు.రేవంత్ చేసిన బీసీ కులగణనకు మా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడుతున్న బిల్లుకు మద్దత్తు ఇవ్వాలన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలోని వారసంత వేలం వాయిదా

### తదుపరి తేదీలు ప్రకటిస్తామని తెలిపిన పురపాలక సంఘ కమిషనర్ టీ మల్లికార్జున్ గౌడ్



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 18 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో వార సంత వేలంపాట ఈరోజు జరుగుతామని తేదీలు ప్రకటించారు కానీ వచ్చిన సభ్యులు ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎక్కువగా ఉందని సంతకు సంబంధించిన సౌకర్యాలు సరిగా లేవని మరియు పై అధికారులతో మాట్లాడి సంత వేల పాటను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పై అధికారులతో చర్చించి వారి అనుమతితో త్వరలో తదుపరితీరులను ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు వారి విజ్ఞప్తిని స్వీకరించి పై అధికారులతో మాట్లాడి వేలం పాట ధరావతును తగ్గించడంలో తన వంతు కృషి చేస్తానని తెలుపడం జరిగింది మరియు తదుపరి జరిగే వేలంపాటలో ఎవరైనా పాల్గొనవచ్చని ఇప్పుడు అప్లై చేయని వారు కూడా మళ్లీ చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టి మల్లికార్జున గౌడ్, జూనియర్ అసిస్టెంట్ శంకర్ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం శ్రీకాంత్ పురపాలక సంఘ అధికారులు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ.........

పాలేరు మార్చి 17(వాయిస్ టుడే) నియోజకవర్గంలోని కొండాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జిల్లేపల్లి వీరబాబు పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 వ తరగతిలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి: కొమ్ము శ్రీను

పాలేరు,మార్చి17 (వాయిస్ టుడే )ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, మిర్చికి క్వింటాకు 25 వేల రూ. మద్దతుగా ధర చెల్లించాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండల సిపిఎం కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు.సోమవారం పిండిప్రోలు గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సమావేశంలొ ఆయన మాట్లాడుతూ..ఈ నెల 24వ తేదీన మండల రెవిన్యూ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.పార్టీ నాయకులు దొండేటి నిర్మల్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు పద్మనాభుల సుధాకరరావు, మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్,గ్రామ కార్యదర్శి దొడ్డ లింగస్వామి,మాజీ కార్యదర్శి పప్పుల ఉపేందర్, నాయకులు కాంపాటి బాబురావు,పిట్టల పాపారావు,నాగటి సురేష్,పప్పుల చిన్న ఉపేందర్, చామకూరి వీరయ్య,కిన్నర వెంకన్న,కామెళ్ళ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలని

### తహశీల్దార్ విద్యాసాగర్ రెడ్డికి వినతిపత్రం అందజేత

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 17 : (జడ్చర్ల)ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం రాజాపూర్ మండల తహశీల్దార్ విద్యాసాగర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సావిత్రి, అమృత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశ వర్కర్లకు 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని.. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిపోయిన ఆశ వర్కర్లకు ఇప్పటివరకు వేతనాలుపెంచలేదన్నారు. ఆశా వర్కర్లకు పని భారాన్ని పెంచి, పారితోషికం పేరుతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఈ ప్రభుత్వం వెంటనే ఆశల సమస్యల పైన యూనియన్ నాయకులతో చర్చించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం స్కీం పేరుతో దళిత బంధు ఎగనామం పెట్టేందుకు కుట్ర

### పూల రవీందర్

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 18: సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం, సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద గల సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఆఫీసు నందు మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం మరోసారి దళితులను వంచించే కుట్రలో భాగమని,రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగులకు మూడు లక్షలు ఇస్తున్నామని చెప్పి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ఇస్తానన్న 12 లక్షలు ఎగనామం పెట్టడానికి దళితులను మోసం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, గత ప్రభుత్వంలో దళిత బంధు పథకం ద్వారా దళితులకు 10 లక్షలు ఇస్తే , ఎలక్షన్ హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం స్కీం కింద 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తట్లేదని, ఒక దిక్కు అసంబద్ధంగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాల సామాజిక వర్గ ఆగ్రహానికి లోనవుతూ మరో దిక్కు అంబేద్కర్ అభయ హస్తం ఇవ్వకుండా దళితులను మోసం చేస్తూ,ఏవేవో పనికిరాని మూడు లక్షల స్కీమ్ ల ఆశ నిరుద్యోగ యువతకు చూపెడుతూ, దళితులందరినీ రాష్ట్ర ప్రభుత్వం మోసగిస్తుందని,ఇదంతా కుండలు పెట్టి బిందెలు దొబ్బే ప్రయత్నం లో భాగమేనన దళిత సామాజిక వర్గం ఇదంతా క్షుణంగా గమనిస్తుందని రాజీవ్ యువ వికాసం వద్దు అంబేద్కర్ అభయహస్తం ముద్దు అని ఇప్పటికైనా దళితులకు అంబేద్కర్ అభయహస్తం స్కీంను ఇవ్వాలని లేనిపక్షంలో రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాలలే తగిన గుణపాఠం చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ అల్లాడి. పాల్రాజ్, పినపాక నియోజకవర్గం ఇన్చార్జ్ పిల్లి. రవి వర్మ, అశ్వరావుపేట బాధ్యులు చల్లా. పుల్లయ్య పాల్గొన్నారు.